REGD : No. H 18 విడి ప్రతి 0-20పై. 11-3-66 శుక్రవారం

జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 38] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 10

స్వర్ణకారుల పేరుతో స్వాహాకారం!

బ్యాంకును బురిడీకొట్టిన పంచాయతీ అధ్యక్షుడు!

రు 9200 ల చెక్కు రు 29200 లుగా ఫోర్జరీ

అనుమానం కలిగిన పిమ్మట బ్యాంక్ ఎట్లా పాస్‌చేసింది?

పత్రికా వార్తలనుగూర్చి పెద్దలు కొన్ని అభిప్రాయాలు వెలిబుచ్చారు. ఇవి చూడండి:

"ఒక్కొకసారి అనిపిస్తుంటుంది- పత్రికా వ్యాసంగం అంటే పెద్దవార్తలను గురించేననీ, పతాక శీర్షికలు సృష్టిస్తాయని... అసాధారణమైనవి, అసామాన్యమైనవి, ప్రత్యేకమైనవే వార్తలు. ఒక విదారుల వృత్తాంతం వార్త అవుతుందికాని, నూరు పెండ్లిండ్లుకాదు. ఒక బ్యాంకు మోసం వార్తకాని, బాగా నడుస్తున్న కొలదన్ని బ్యాంకులది వార్త కాదు. కీలకమైన అణుశక్తి సంస్థలో ఒక కమ్యూనిస్టు ఉద్యోగి కావడం వార్తకాని, అరవైఐదువేలమంది విశ్వాసపాత్రులైన వుద్యోగులుండడం వార్తకాదు. దొమ్మరి గుడిసెలమీద దాడి జరిగినప్పుడు ఒక పూజారి పట్టుపడ్డాడంటే అది వార్త అవుతుందికాని, లక్షలమంది పవిత్రులైన పూజారులు వార్త కాదు. వ్యక్తీకృతమైన సమాజ జీవితచిత్రణమే వార్తగా చెలామణి అవుతుందేమో!"

ఇందులో మొదటి వాక్యం 'టైమ్' పత్రిక సంపాదకీయంలోనిది. మిగతా వాక్యాలు ఎమోరి బోగార్డస్ వ్రాసిన "ది



ఈయనే సుందరరామరెడ్డి.

మేకింగ్ ఆఫ్ పబ్లిక్ ఒపీనియన్" నుండి సేకరించినవి. మొన్న 4 తేది ఒక మహానుభావుడు రూ 9,200 ల చెక్కును రూ 29,200 లుగా దిద్ది నెల్లూరు సెంట్రల్ బ్యాంకును బురిడీకొట్టించినవృత్తాంతం ఈవారం నెల్లూరుపట్టణంలో విద్యుల్లతలా మెరిసిపోయింది. ఇందులో రాజకీయాలుకూడా నమ్మిళితమయ్యాయనే వదంతులు వ్యాపించడంతో ఈ వార్తా ప్రాధాన్యత యినుమడించింది; దానికి మొదటిపుటలో పతాకశీర్షికతో స్థానం యివ్వవలసి వచ్చింది. ఇక వివరాలు చదవండి—

శ్రీ వంగూరు సుందరరామరెడ్డి ఒక జిన్నర మాసాల్కతం గూడూరు సమితిలోని చురుగొండ పంచాయతీకి 'ఏకగ్రీవంగా' ఎన్నుకోబడిన అధ్యక్షుడు. ఈ గ్రామంలోనే స్వర్ణకారుల వృత్తికోసం నెలకొల్పబడిన సహకార సంఘానికికూడా ఈయనే ప్రెసిడెంటు. సదరు స్వర్ణకారుల సహకార సంఘానికి కేటాయించబడిన మొత్తంలో మొదటి వాయిదాగా రూ 9,200 లకు గూడూరు బి. డి. ఓ. శ్రీ ఆల్‌ఫ్రెడ్ చెక్కు ఇచ్చాడు. ఆ మొత్తానికి అతనివద్ద రసీదు తీసుకున్నాడు. అది జాయింటు చెక్కు. అటు బి. డి. ఓ., ఇటు స్వర్ణకారుల సహకార సంఘాధ్యక్షుడైన శ్రీ సుందర రామరెడ్డి ఆ చెక్కులో సంతకాలు చేశారు. ఆ చెక్కును సదరు సుందరరామరెడ్డి 4 తేది నెల్లూరు సెంట్రల్ బ్యాంకుకు తీసుకవచ్చి డబ్బివ్వమని అడిగాడు. అప్పటికే ఆ రూ 9,200 ల మొత్తం, అంకెల్లో అక్షరాలలోకూడా, రూ 29,200 లుగా దిద్దబడి వున్నందున అనుమానంకలిగి ఆ గుమాస్తా, ఆ అకౌంటెంటుకూడా నగదుగా చెల్లదు



కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ నుండి అందుకుంటున్న శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారు.

పొమ్మన్నారు. ఏమి చెప్పుతున్నా వారు వినలేదు, మెత్తబడలేదు దానితో సుందర రామరెడ్డి బ్యాంకు అధ్యక్షులైన శ్రీ ఆనం వెంకటరెడ్డిగారి వద్దకుపోయి ఏమి చెప్పినున్నాడో ఏమో, వెంకటరెడ్డిగారు ఆ గట్టిగా చెప్పారు. అధ్యక్షుని ఆదేశాన్ని తిరస్కరించడంతప్ప సెక్రెటరీకి గత్యంతరం లేకపోయింది. స్వాల్ వ్రాతం తానే తెప్పించుకొని, తానే స్వయంగా వ్రాసి, చెక్కును ప్యాస్‌చేశాడు. సుందర

బ్యాంకునేకాదు; రెండు రాజకీయవర్గాలను కండ్లు కప్పగలిగిన కాలాంతకుడు!

చెక్కును 'ఆనర్' చేయవలసిందిగా స్వయంగా చెప్పారట. ఆ సమయంలో సెక్రెటరీగారు లేరు. అధ్యక్షుడు చెప్పినా అకౌంటెంటు 'రిస్కు' తీసుకోదలచలేదు; చెక్కు దిద్దబడి వున్నదని, అనుమానంగా వున్నదని చెప్పాడు; ప్యాస్‌చేయుటకు నిరాకరించాడు. వెంకటరెడ్డిగారు ఇంటికి పోయి, మళ్ళీ బ్యాంకుకు ఫోన్‌చేశారు. ఇంతలోగా సెక్రెటరీగారువచ్చి వుండినారు. ఆ సుందరరామరెడ్డి పంచాయతీ అధ్యక్షుడని, తనకు తెలుసునని, చెక్కును తీసుకొని డబ్బు యివ్వవలసిందని రామరెడ్డి రూ 29,200 లు జేబులో వేసుకొని గుట్టుగాపోయాడు. ఇదీ జరిగిన అసలుసంగతి. మేము ఒకరికి నలుగుర్ని, ఒకరికి నాలుగుసార్లు విచారించి, బాగ విచారించి, మరీ మరీ విచారించి ప్రకటిస్తున్న వృత్తాంతం ఇది.

ఎట్లా యిచ్చారు?

9200 అంకెకుముందు 2 అని; అక్షరాలలో యిరవైవేలని చేర్చబడినప్పుడు; వ్రాతలో, సిరాలో తేడావున్నపుడు; సవ

—కొరవ 5 వ పేజీలో

జమీన్‌రైతు

ఉగాది సంచిక

23-3-66 తేది

వెలువడుతుంది

1/4 డెమ్మీ సైజులో

త్రివర్ణ ముఖపత్రము

చక్కని వ్యాసాలు

కథలు

పద్యాలు – గేయాలు

ఉగాది విరుదావళితో

ఆకర్షణీయంగా వుంటుంది

ప్రకటన దార్లకు

మంచి అవకాశం

– వివరాలకు –

జమీన్‌రైతు

నెల్లూరు

ఫోన్ : 54

శ్రీ కళ్యాణరావు కాలధర్మం

నిష్కళంక దేశభక్తుడు, నిరుపమత్యాగి



నిష్కళంక దేశభక్తుడు, నిరుపమత్యాగి, జమీందారీ వుద్యమానికి వెంకటగిరిలో వెన్నుపూసగా వుండిన రైతు నాయకుడు, నిరాడంబర నిస్వార్థజీవి, సర్వప్రియుడు, గౌరవపాత్రుడైన శ్రీ కటికనేని కళ్యాణరావుగారు 7 తేది మధ్యాహ్నం 3 గంటలకు వెంకటగిరిలోని తన స్వగృహంలో కన్నుమూశారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.

శ్రీ కళ్యాణరావుగారు చాలకాలంగా అనారోగ్యంతో పడకలో

—కొరవ 4 పేజీలో

రోజంతా వుత్సాహముగా వుండుటకు

ఆరోగ్యలేహ్యము

(Registered)

మీరు ప్రతిదినము రాత్రి కొలది 'ఆరోగ్యలేహ్యము'ను సేవించిన ప్రొద్దునసే ఒక్కసారి సాఫీగా మలమును విసర్జింపజేయును. మలబద్ధకము, అతిఉష్ణము, పాలుమాటకను పోగొట్టి శరీరమునందు వుత్సాహమును కలుగజేయును. రక్తశుద్ధి - రక్తవృద్ధిపరచును మెదడును, దేహమును బలపరచి ఆరోగ్యముగానుంచును. అజీర్ణము, కాలకడుపు నొప్పి, కీళ్లనొప్పులను నివారించును. రుచి, సువాసన కలిగియుండును.

పుర్తి యింట వుండదగిన దివ్యౌషధము.

పెద్దడబ్బి రూ. 2-00. శాంపిల్‌డబ్బి 0-50 పైసలు

అన్ని మందులషాపులలో దొరకును.

బాబిలాల్ ఫార్మసీ, సుబేదారుపేట—నెల్లూరు

గూడూరు మునిసిపాలిటీవారి

వేలం నోటీసు

* * *

గూడూరు మునిసిపాలిటీ తాలూకు ఖపస్థాండులోని కొట్టున్నూ, కొత్తగాకట్టిన కూరగాయల మార్కెట్టు ప్లాట్లున్నూ, మాంసపు మార్కెట్టున్నూ, చేపల మార్కెట్టున్నూ, మాంసపుప్లాట్లున్నూ, బండ్లదొడ్డి మరియు మున్సిపల్ లంకులు వగైరాలు తాలూకు గుత్తను 1966-67 సం॥ నకు కౌన్సిలువారిచే నిర్ణయింపబడిన రేట్ల ప్రకారము దుమ్ములను కౌన్సిలువారిచే ఆమోదింపబడిన నోటిఫికేషన్‌లోని షరత్తుల ననుసరించి వసూలు చేయు హక్కున్నూ బహిరంగముగా గూడూరు మునిసిపల్ ఆఫీసులో 17-3-66 తేది ఉ॥ 9 గంటకు వేలముపాటలు జరుపబడును. పాటదార్లు నోటిఫికేషన్ షరత్తులకు లోబడి పాటలు పాడవలెను. ఇతర విషయములను ఆఫీసు వనిచేయు కాలమందు మేనేజరుగారివద్ద నుండి తెలిసికొనవచ్చును.

కె. అంజనేయులు,
సెక్రటరీ ఇండ్ స్పెషల్ ఆఫీసరు.

నెల్లూరుజిల్లా
అఫిషియల్ రిసీవరు కోర్టులో

నెల్లూరు సబ్ కోర్టు:
ఐ. పి. నెం. 21/1958. రు. వంగవరుగు సుబ్బారెడ్డి - తండ్రి లక్ష్మీ నర్సారెడ్డి - చేజర్ల - అత్మకూరుతాలూకా, నెల్లూరుజిల్లా —ఇన్‌సాల్వెంటు.

పై నెంబరు ఇన్‌సాల్వెంటువల్ల రావలసిన బాకీలకు అయా రెవిన్యూ డిక్రీదార్లు తమ బాకీరుజువు పత్రములను యీ ఆఫీసులో 15-8-1966 తేది వరకు 2 గంటలోగా దాఖలు చేసుకోవలెను. లేనియెడల వారల బాకీలకు దామా షావంటియివ్వబడదు.

—వి. విశ్వనాథం.
అఫిషియల్ రిసీవరు - నెల్లూరు.

గుంటూరు
అడిషనల్ సబు కోర్టులో

E. P. No. 103 of 1965

O. S. No. 14 of 1956.

(2) పిచ్చిరెడ్డి నరసింహారెడ్డి (3) ఈ పీరారెడ్డి (4) ఈ వెంకటేశ్వరరెడ్డి (5) ఈ పాపిరెడ్డి - నిడమర్రు.

—2 to 5 వ్యతిరిక్తులు-డి. వ్హోల్డరు. ఫిమవరపు వెంకటరెడ్డి

—(వాది)-బెడ్డిమెంటు దెబారు.

ఈ నెంబరు (వాది) బెడ్డిమెంటుబెట్టరు తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని ఈ కోర్టువారివల్ల 28-3-66 తేదిన బహిరంగముగా వేలంవేయబడును. పాటదార్లుహాజరై వేలుపాటలు పాడుకొనవలసినదిగా తెలుపడమైనది.

గుంటూరు డి. మంగళగిరి సబు డి. యిబారా, నిడమర్రు గ్రామంలోని బెడ్డిమెంటు దెబ్బరు తాలూకు ఆస్తివివరము:-

డి. నె. 117 రు, యు 2-90 క్లు పూరా పూడికి హద్దులు:- [తూ] వుయ్యూరు రామచంద్రారెడ్డి భూమి [ద] సర్కారు డొంక [ప] వుయ్యూరు వెంకటరెడ్డి భూమి [ఉ] సర్కారు డొంక. ఈ హద్దుల మధ్యగల యు 2-90 క్లు భూమిన్ని, ఇందులో కట్టియున్న బిల్డింగులన్ని చక్కు చేయి చున్నట్టిన్ని ఓపెంటు మోహరు పెడ్డున్నూ, దానిని పగయిదారులు.

షరా:- షెడ్యూలాస్తికి బెడ్డిమెంటు దెబ్బరు బర్చిన ఖాతీనుఖాండు రద్దుకాఁబడినది. సరాస్తిమీద ఎట్టి అన్యాక్రాంతములు లేవు. సర్కారుపాట రూ. 3000/-

—యం. హనుమంతరావు.
డి. వ్హో. అడ్వకేటు.

జమీందారు

శ్రీ విశ్వావసు ఫాల్గుణ అమావాస్య వంపటి
శుక్రవారం 11-3-1966

అన్నీ సమస్యలే!

దేశానికి అన్ని సమస్యలే అయ్యాయి. శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానిత్వాన్ని చేపట్టినప్పటినుంచే అన్ని సమస్యలూ ఒక్కసారిగా ఆమెను ముట్టడిస్తున్నాయి; వాటితో ఆమె నిత్యమతమైపోతున్నది. పాకిస్థాన్ సమస్య వుండనేవుంది. నాగాల సమస్య పరిష్కారం కాలేదు. ఆహార సమస్య రంజరపెడుతూనేవుంది. ఆర్థిక ఇబ్బందులు అంధోళనపరుస్తూనేవున్నది. వీటి పరిష్కారానికి దృఢచిత్తంతో, ప్రశాంత వాతావరణంతో సమైక్యకృషి అవసరమనివుంది. కాని దేశం అలాంటి వాతావరణానికి రోజురోజుకు దూరమవుతున్నదా అనిపిస్తుంది.

నాగాల తిరుగుబాటు అణచివుండగా, అస్సాం రాష్ట్రంలోని మిజోకొండజాతిల్లో కల్లోలితమైపోయింది. కేరళ బంద్ మంటలు చల్లారిచల్లారకముందే పశ్చిమ బెంగాల్‌లో ప్రజ్వరిల్లినది. పంజాబీసుబా ప్రశ్న తక్షణం పరిష్కరించకుంటే ప్రమాదం సంభవించేట్లున్నది బొంబాయిలో గుడ్డలమిల్లు కార్మికులు పదివన్నెండు రోజులుగా సమ్మె కొనసాగిస్తున్నారు. అంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వోద్యోగులు 28 తేది సమ్మెజేయబోతున్నారు. ఇక పార్లమెంటులో దూద్దానూ అంటే అల్పసంఖ్యాకులైన ప్రతిపక్షీయులు ప్రభుత్వాన్ని అల్లరిపాలు జేసేస్తున్నారు. పిమూలజాతినా, ఏవిషయం జూదినా అరాజకంగా, అంధోళనగా, నిరాశగా, నిస్పృహగా కనబడుతున్నది, బాగుప్ప కలుగుతున్నది. ఏమిటీ పరిస్థితి అనేదిగిలు పుడుతున్నది. దేశం బాధ్యత ఛాంగెన్‌దేనా, ప్రతిపక్షీయులకు అందులో బాధ్యతలేదా అనే సందేహం కలుగుతున్నది.

శ్రీమతి ఇందిరాగాంధీ మాటలు తిగ్గింది, సమస్యల పరిష్కారంలో నిమగ్నమైవున్నది. బెంగాల్‌లో ప్రతిపక్షాలు కల్లోలాన్నలేపి, కాల్పులకు దారితీసి, సైనికుల ప్రవేశానికి అవసరం కల్గిస్తే అమెన్వయంగాపోయి పరిస్థితి వరిశీలింది వచ్చింది. మిజోకొండజాతివారు పాయుధ తిరుగుబాటుకు పూనుకొని అతిక్రూరగడగడలాడిస్తే గొహతికిపోయి స్వంతంగా విచారించి వచ్చింది. పంజాబీసుబా విషయం తాడోపేడో తేల్చుటకు పూనుకున్నది ఆహారకొరతనుండి దేశాన్ని బయటవడవేయుటకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నది. ఈసమస్యల్ని ఒక పరిష్కారరూపానికి రావడానికి కొంత వ్యవధి అవసరంలేదా? దానికి అవసరమైన వాతావరణాన్ని కల్పించవలసిన బాధ్యత దేశీయులందరిమీదలేదా? ఇది ప్రతిఒక్కరు ఆలోచించవలసిన ప్రశ్న.

పరిపాలనలో లోపాలు లేకపోలేదు సమస్యల పరిష్కారంలో విలంబనం జరగకుండా పోవడంలేదు. కొన్ని సందర్భాలలో ఉపేక్షకూడా లేకుండాపోవడం లేదు. ఉదాహరణకు బిళోల ప్రశ్నే చాలు. అది ఈనాడు ఆకస్మికంగా తలెత్తిసమస్యకాదు. కాని దానిపట్ల ప్రభుత్వంవిమాత్రంశ్రద్ధవహించలేదు.లేకుంటే ఆ పరిపాద్దతిద్వారా ఈ నాటికి ప్రమాదాలు లేకపోయేవికాదు. తిల్లా ముఖ్యపట్టణం అయినబాబుదాయల హస్తగతమయ్యేదికాదు. సైనికులను, వివిధ ప్రాంతాలనుండి దింపవలసినమర్గతిరలిగేదికాదు. తిరుగుబాటు నణచుటకు పెద్ద సైనికవర్గ అవసరమయ్యేదికాదు. మనప్రభుత్వం ఆచరణాత్మకంగావుండివుంటే బిజోకొండజాతివారికి అపనిక ఆయుధాలు లభ్యమయ్యేదికావు. వారికి తూర్పుపాకిస్థాన్‌లో గూడిల్లా శిక్షణ లభించేదికాదు. ఈ లోపాలన్నీ ఈరోజు ఒక్కసారి బయిటపడికాదు. అందువల్ల బయిటనుంచ్చరణ ఒక్కదినంలో సాధ్యమయ్యేదికాదు. వ్యవధి అవసరం. దానికితగిన అవకాశాన్ని యివ్వాలే కాని బెంగాల్‌లోవలె అరాజకాన్ని సృష్టించడం దేశరక్షకులగిన ఎవ్వరూ చేయబగినవనికాదు. ప్రజల అసంతృప్తిని రెచ్చగొట్టడం అగ్నిలో అజ్యం పోయడమే అవుతుంది. ఇలాంటి అకృత్యాలను ప్రోత్సహించడం దేశానికి కిరసనోహం చేయడమే అవుతుంది.

ప్రభుత్వం ఏదో చేయలేదని అరాజక చర్యలకు పురికొల్పడం ప్రజలకు తీరని అపకారంచేయడమేఅవుతుంది; వారిని తేని ఇక్కట్లకుగురిచేయడమేఅవుతుంది. దేశంవట్ట, దేశీయ సమస్యలపట్ల ఎవరి బాధ్యతను వారు గుర్తించి వ్యవహరించడం ప్రస్తుతం ప్రతిఒక్కరికర్తవ్యం. ప్రజలను నిర్మాణాత్మకమార్గంలోనడపడం, ప్రభుత్వంతో సహకరించడం ప్రతిపక్షాల బాధ్యత.

నక్సలిజానతో నిష్కర్షయైన నిర్ణయాలతో సమస్యలను పరిష్కరించి, వెదరింపులకు, వుద్యమాలకు, అంధోళనలకు, ప్రదర్శనలకు అస్కారంలేకుండాచేయడం; వారి అవేదనను అర్థంచేసుకోవడం; దుర్భర పరిస్థితులనుండి ప్రజలను కాపాడడం వ్యవస్థాపక ధర్మం.

లోకసంచారి

★ కమ్యూనిస్టుప్రపంచంలో గొప్పమార్పు
★ అమెరికాప్రకటన మనబోంట్లకు నోటీసు
★ ఆసియాలో కమ్యూనిస్టేతర కూటమి

రష్యాలో రచయితలస్వేచ్ఛపై దాడి జరిపినందుకు చైనా కమ్యూనిస్టుపార్టీ అండదండనవైనం రదువరులకు వకిరదు మైనది. ఇతర కమ్యూనిస్టుపార్టీలనేకం అదేవిధంగా ఖండించినవి. ఇది గొప్ప మార్పు. కమ్యూనిస్టుప్రపంచానికి రష్యా పిశృతూచి. దానిమీద ఈగ వాలనియ్యకుండా నాలుగు దశాబ్దాలపాటు ప్రపంచ కమ్యూనిస్టుపార్టీలన్ని కాపాడినది. ఇంతలో కమ్యూనిస్టుపార్టీలనురలిపే, అదిరించే కోమింటర్న్ (కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్) రద్దయినది. అవున్యాం కట్టుకున్న వాడు పోయాడు! అతర్వాత కమ్యూనిస్ట్ రాజ్యాలను కలిపి, కాసిస్తూ, పనిలోపనిగా కమ్యూనిస్ట్ పార్టీలనన్నిటిని కూడగడుతూ వచ్చిన కోమిఫారం (కమ్యూనిస్ట్ రాజ్యాల ఇంఫర్మేషన్‌బ్యూరో) వర్సింది; కొన్నాళ్ళకు అదీపోయింది. అంతట రష్యా పార్టీలేక మరొక పార్టీవార్షిక సమావేశాలకు ఇతర కమ్యూనిస్ట్‌పార్టీల ప్రతినిధులంతాచేరి వర్సించడం ప్రారంభించారు. ఒకటిరెండుసార్లు చాలాలు అన్నిపార్టీల ప్రతినిధుల ప్రపంచసభ పిల్వబడినది. చైనానమస్కారాలోనూ అన్ని సమస్యలు చర్చించారు. అ చర్చలతర్వాత చైనా సమస్య విషమించింది. రష్యాపార్టీలుకొన్ని చైనాపార్టీలు కొన్ని-ఖచ్చితంగా చీలిక పరిణమించింది. స్టాలిన్ హోరాటిని కృశ్చేవ్ ఖండించడంతో పాశ్చాత్య కమ్యూనిస్ట్ ఐక్యతకు పెద్ద దెబ్బతగిలింది.

ప్రస్తుతం పిదప ఈ ప్రజాస్వామిక వాయువు కాస్త పెరిగితే కమ్యూనిజం మరి కొంత అయిన్ను పోనుకుంటుంది. కాని పాశ్చాత్య కమ్యూనిజంరూపు మారిపోతుంది. ఇంతకూ ప్రపంచ కమ్యూనిస్ట్ పార్టీవారి చీలికలు ఎన్నిరకాలో? ఎవరెవరు ఏయేపార్టీలో? ఎన్ని దేశాలలో? ఎన్ని పార్టీలు? ఎన్ని ఫ్రాక్షన్లు? ఎన్ని ఫ్రాక్షన్ల నాయకులు? ఎన్ని ఫ్రాక్షన్ల సభ్యులు? ఎన్ని ఫ్రాక్షన్ల అనుచరులు? ఎన్ని ఫ్రాక్షన్ల అభిమానులు? ఎన్ని ఫ్రాక్షన్ల సానుభూతిపరులు? ఎన్ని ఫ్రాక్షన్ల ఆదరణ? ఎన్ని ఫ్రాక్షన్ల ఆశీర్వాదాలు? ఎన్ని ఫ్రాక్షన్ల ఆశీస్సులు? ఎన్ని ఫ్రాక్షన్ల ఆకాంక్షలు? ఎన్ని ఫ్రాక్షన్ల ఆశయాలు? ఎన్ని ఫ్రాక్షన్ల ఆదర్శాలు? ఎన్ని ఫ్రాక్షన్ల ఆలోచనలు? ఎన్ని ఫ్రాక్షన్ల ఆవేదనలు? ఎన్ని ఫ్రాక్షన్ల ఆక్రోశాలు? ఎన్ని ఫ్రాక్షన్ల ఆక్రందనలు? ఎన్ని ఫ్రాక్షన్ల ఆర్తనాదాలు? ఎన్ని ఫ్రాక్షన్ల ఆవేశాలు? ఎన్ని ఫ్రాక్షన్ల ఆగ్రహా



★ సూళ్లూరుపేట రైతుమహాసభ-పదివేల మందితో బ్రహ్మాండమైన ఉత్సవం

★ విద్యార్థులమధ్య కొట్లాటగా పరిణమించిన కనిగిరి టీచర్ల ట్యూషన్ స్పర్ధలు

★ అన్నారెడ్డిపాళెంటీచరుబియ్యంవిరాళం

సూళ్లూరుపేట రైతుసభ

పేరారెడ్డిగారు ఎట్టి? జిల్లాకాంగ్రెస్ రాజకీయాలలో విప్లవం జరిగిన తర్వాత రెండుమాసాలవరకు ఈ ప్రశ్నతో అందరిని 'సస్పెన్సు'లో పెట్టేశారు శ్రీ బద్దెపూడి పేరారెడ్డిగారు. వారి తర్వాత వీరు, వీరి తర్వాత వారు పోటీలుపడి తనవద్దకు వరుసగెత్తి ప్రాధేయపడేట్టు చేసుకున్నారు శ్రీ పేరారెడ్డి. సూళ్లూరుపేట తాలూకాలో కానొక అనుల్లంఘనీయమైన శక్తిగా పరిగణను పొందారు శ్రీ పేరారెడ్డి. ఉభయులకూ అంతగా ఆశలు కల్పించిన శ్రీ పేరారెడ్డి, కొందరిని హతాశులను చేశా

> **ఏమైంది?**
>
> ఆత్మకూరు సమితి మేనేజర్ను ఒక వి. ఎల్. డబ్ల్యు. దుర్భాష లాడడం; ఒక బెదరింపు జాబు రావడం జరిగింది. దీనిమీద సమితి కాని, జిల్లాపరిషత్తుకాని, పోలీస్ కాని ఏమైనా చర్యతీసుకున్నదా? ఇలాంటి విషయాల్లో ఉపేక్షచేస్తే ఏ ఉద్యోగిమాత్రం నిర్భయంగా ఎట్లా పనిచేస్తాడు?

రేమోననిపిస్తుంది. ఇంతవరకు ఆలోచనానిమగ్నుడై, అనిర్ణయ వైఖరిలోవుండిన శ్రీ పేరారెడ్డి, 3 తేది ఒక్కసారి విజృంభించాడు; తన వ్యక్తిత్వాన్ని, బలాన్ని ప్రదర్శించుకున్నాడు. పేరారెడ్డి అంటే పేరారెడ్డే అనిపించుకున్నాడు.

3 తేది తాలూకా రైతుసభను ఏర్పాటు చేశాడు. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిమ్మారెడ్డిగారిని; వెంకటగిరి రాజాగారలను; జిల్లాకాంగ్రెస్ విప్లవనాయకులను ఆహ్వానించాడు. భారీ ఏర్పాట్లు చేశాడు. జనాన్ని బాగ సమీకరించాడు. కాని అనారోగ్యం కారణంవల్ల ఆఖరు నిమిషంలో తిమ్మారెడ్డిగారు రావడం ముగించారు. వారు రాకపోయేసరికి వారితోటి రాదలచుకున్న వేమారెడ్డి వెంకురెడ్డి, కొండయ్యగారలుకూడా చాలించుకున్నారు. కడకు వెంకటగిరిరాజాగారలు, చంద్రశేఖరరెడ్డిగారుమాత్రం వచ్చారు. వచ్చినవారితోనే లోటు కనపడకుండా కార్యక్రమం బ్రహ్మాండంగా జరిగిపోయింది. అదే గొప్పవిశేషం.

200 కాళ్ల ఎద్దులు పూన్చబడి, రమ్యంగా అలంకృతమైన సూర్యరథంమీద వెంకటగిరి పెద్దరాజా, కుమారరాజా, రాజకుమార్, చంద్రశేఖరరెడ్డి, పేరారెడ్డి ఆసీనులుకాగా, బొట్లు చెవులను దిల్లులు పొడుస్తుండగా, పదివేలమంది ప్రజలు వెంట నడుస్తుండగా పురవీధులలోసాగిన వుత్సవం నేత్రానందంగావించింది. సూళ్ళూరుపేటలో కని విని ఎరుగని వేడుకగా దీనిని పేర్కొంటున్నారు. ఇంతటి జనసందోహము, ఏర్పాట్ల విభవము సభాతోనభవిష్యతి అంటున్నారు. ప్రజలలో ఈ వుత్సాహానికి జిల్లాకాంగ్రెస్ విప్లవ రాజకీయాలు ఒకకారణమైతే, వెంకటగిరి రాజాగారి సందర్శనా కుతూహలం మరో ముఖ్యకారణమైంది. అందుకే తిమ్మారెడ్డి రాకపోయినా, నిస్పృహమాత్రం కనపడలేదు.

ఉత్సవము, సభాకార్యక్రమానికిముందు యూనిఫారములు ధరించిన వెయ్యిమంది విద్యార్థులుచేసిన వందనవిన్యాసాన్ని రాజాగారు తిలకించి, నాలుగుమాటల అంగ్లప

—8 వ పేజీలో

దుమ్ము దుమారంగా జరిగిన గూడూరు లైబ్రెరీ ఎన్నిక

అనం - స్వతంత్ర చెలిమి : స్వస్థానంలో ఆధిక్యత నిలబెట్టుకున్న చంద్రశేఖరరెడ్డి

గూడూరు ఎస్. ఎల్. ఎ. ఎన్నికలో కనపడిన రాజకీయ వైతన్యందూస్తే వాక అంగ్లనానుడి జ్ఞాపకమొస్తుంది. When small posts cast long shadows it is a sign for sunset. అంటే చిన్నస్తంభాలకు పెద్దనీడలు పడుతున్నాయంటే అది సూర్యాస్తమయానికి చిహ్నమని దాని అర్థం. అట్లనే చిన్నపదవులకు జరిగే పోటీల్లో కూడా పెద్ద రాజకీయ రాద్ధాంతం జరుగుతున్నదంటే అది దేనికి చిహ్నమో సులభంగా వూహించుకోవచ్చు. అసలు యీ విశేషరి దృష్టిలో రాజకీయాల్లో తిరిగేవారికి లైబ్రరీలకూ ఎప్పుడూ పొత్తుకుదరదు కాని యిప్పుడు మీరు గమనిస్తున్నట్లు దుమ్ముదుమ్ముగా జరుగుతున్న యీ లైబ్రరీ కమిటీఎన్నికల్లో మన జిల్లా రాజకీయనాయకులు చూపిస్తున్న శ్రద్ధాశక్తులు చూస్తుంటే గుండె బాదుకోవాలనిపిస్తుంది.

ఒక్కోసారి కాలపరిస్థితులు అట్లాగేను కొస్తాయి. లేకుంటే యీ లోకల్ లైబ్రరీ అథారిటీ కమిటీ సభ్యత్వాలకు జరిగే ఎన్నికలేమిటి, ఇంతటి రాజకీయపురంగు యేర్పడడమేమిటి? సాధారణపు రోజుల్లో యీ కమిటీ సభ్యత్వాన్ని చేతబట్టుకొని బొమకొనేదేమి అంతగా వుండదు అయినా నేటి జిల్లా పరిస్థితులదృష్ట్యా మన జిల్లానాయకులకు యీ పదవిలో కూడా అంత 'పస' కనపడుతున్నట్లు



ఇంటగెలిచిన జి. ప. ఛైర్మన్ శ్రీ చంద్రశేఖరరెడ్డి

న్నది. రాజకీయాలు వైరితలలు వేయడం ప్రారంభించాలగాని అది ఎక్కడకైనా తీసుకొనిపోతుంది. అసలు ఏ వ్యక్తైతే సెంట్రల్ బ్యాంకు కేంద్ర శాశ్వత వాసిగావుంటూ ఒకపట్టాన రాజకీయ పూజారిగా వ్యవహరిస్తున్న వ్యక్తి ప్రభుత్వంచేత నామినేట్ చేయబడకొని రొట్టెదారిన ప్రవేశించింది యీ లైబ్రరీ అథారిటీ అధ్యక్షులుగా ఏనాడు అవతరించాడో, ఇక ఆ లైబ్రరీ అథారిటీలో పిడుగున్నా లేకపోయినా రాజకీయాలు మాత్రం దండిగా వుండగలవని ప్రాజ్ఞులైన కొందరు జననాయకులు కోస్యం చెప్పనేచెప్పారు. అప్పటి కోస్యం యిప్పుడు అక్షరాలా నిజమైపోతున్నది. గూడూరు తాలూకా నిమిత్తం జరిగిన ఎన్నిక తతంగం యిందుకు ప్రత్యక్ష తార్కాణం.

జిల్లా అధికార రాజకీయాల్లో జరిగిన మార్పుల అనంతరం జరుగుతున్న మొదటి కలుగమికి, ఎన్నికలంటూజరుగుతున్నాయి గనుక తమతమ బలప్రదర్శనలకు అనువైన యీ వేదికలను వాడుకుందాం కాదా? వాడుకుందామనుకోబట్టేనే యీ ఎన్నిక యింత ఆర్భాటంగా జరిగింది.

—8 వ పేజీలో

ఒంగోలు వార్తలు

లక్ష్మీపురం హత్య!

చీమకుర్తి సమీప గ్రామమైన లక్ష్మీపురం గ్రామస్థుడు కల్లూరు కోటయ్య 2 తేది రాత్రి పొలంలో పడుకొనివుండగా హత్యచేయబడినట్లు తెలుస్తున్నది. కోటయ్య ఆరాత్రి ప్రొద్దుపోయేవరకు కొందరితో కలసి చేలో వరిగడ్డి తొక్కిస్తూవుండి, పని అయిపోయినతర్వాత ఇంటికిపోయి భోజనంచేసి వచ్చిపడుకున్నాడని; గుర్రాల తిరుపతయ్య తెల్లవారుఝామున చేలోకిపోయి కోటయ్యను లేవగొట్టబోగా, అతను చనిపోయి పడివుండినాడని; అతని శరీరంపై గొడ్డలిదెబ్బలు, బరిసెపోట్లు వుండినవని; ఈ విషయం తిరుపతయ్య, నల్లూరి వెంకటేశ్వర్లుగారలు గ్రామమునసబుకు రిపోర్టుచేశారని తెలుస్తున్నది. చీమకుర్తి పోలీస్ దర్యాప్తు చేస్తున్నది ముద్దాయిల ఆచూకీ తెలియలేదట.

భీమవరం దహనం

ఒంగోలు తాలూకా భీమవరం అగ్నిప్రమాదానికి గురియై, 18 ఇళ్లు కాలిపోయినవి. తాసిల్దారు శ్రీ మాధవరావు అగ్నిప్రమాద బాధితులకు ప్రభుత్వసాయాన్ని అందించాడు.

స్టాంపుల కొరత

ఒంగోలులో కోర్టుఫీజు స్టాంపులు, రాపిస్టాంపుల కొరత తీవ్రంగా వున్నది. సలుగురు వెండర్లనైనా నియమించకుంటే ఈ కొరత తీరదు.

మీ గృహావసరములకు కావలసిన
దగ్గర డోరియా, దూరపు డోరియా
★★ "ఎవరెస్టు" ★★
సిమెంటు రేకులు
అన్ని సైజులలోను సరసమైన ధరలకు
Phone: Office 417, Residence 417 A. Grams: IRON
దర్శి గురుస్వామిశెట్టి & కో
అయిరన్ రిజిష్టర్డు స్టాక్ హోల్డర్సు.
సంతపేట - నెల్లూరు-1
పిరివద్ద దొరకును. అన్నిరకముల బండిపట్టాలు, కమ్ములు, హార్డువేరుసామానులు సరసమైన ధరలకు విక్రయించబడును

రేడియో స్కీము



స్కీము ప్రారంభము : 29-1-66 తేది.
మెంబర్లు చేరుటకు గడువుతేది 31-3-66.
మొదటినెల డ్రా 15-4-66.
నెలకు రూ. 20/- చొ॥ 16 వాయిదాలు ప్రతినెల డ్రా జరుగును
Grundig. U. M. S. Electro, Sirco (A. C.)
రేడియోలు, ట్రాన్సిస్టర్ రేడియోలు పొందవచ్చును.
పూర్తి వివరములకు:-
శ్రీ వెంకటేశ్వర రేడియో ఎలక్ట్రికల్స్
ట్రంకురోడ్డు (కొన్నులగర్తవారిపేట) నెల్లూరు.

గుత్తి డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో
O. S. No. 313 of 1962. E. P. No. 131 of 1966.
చింబిల రంగప్ప ... ... —వాది.
బంకి తిమ్మారెడ్డి - సాకిన - కౌలతాపురము - అనంతపురం తా॥ —ప్రతివాది.
వేలం నోటీసు:- ప్రతివాదియొక్క షెడ్యూలు వ్రాయబడిన స్థావరాస్తులు పై కోర్టువారు 30-3-66 తేదిన పై కోర్టుమెదుట బహిరంగ వేలము వేయుచున్నారు. కావలసినవారు ఆ దినము కోర్టుముందు హాజరై పాట చేసుకొనవచ్చునని అందరికీ తెలుపడమయినది.
షెడ్యూలు:- అనంతపురం డి॥ గుంతకల్లు సబ్ డి॥ లో చేరిన కసాపురము గ్రామంలో వుంటే ప్రతివాదియొక్క జమీను మెంబరుచారి వివరం:-

	బాబు	సర్వే నెం.	ఎ. క్లెం.	తరము	కిస్తీ
(1)	సర్కారు పుంజ	473-A	6—31	7-2-0	137
(2)	డిటో	473-B	5—96	6-11-0	డిటో
(3)	డిటో	473-C	13—77	15-3-0	డిటో
(4)	డిటో	476-A	4—98	5-10-0	డిటో

—వి. గుండురావు - వాదితర్ఫు ప్లీడరు.

కోర్టు ప్రకటన - సవరణ:

4-3-66 తేది జమీన్‌రైతు పత్రిక 6వ పేజీలోని కాళహస్తి డి. ము. కోర్టు O.S. No. 67 of 60—E.P. No. 129 of 65 ప్రకటనయందలి ప్రతివాదులపేర్లు అరిగొండ నారాయణస్వామినాయుడు వగయిరాలు అను మాటకు బదులు అరిగొండ నారాయణసామిమొదలి వగైరాలు అని భావించవలసినది. —అడ్వకేటు.

కావలెను

★ ★ ★ ★

మా అంగడిలో పనిచేయుటకు నలుగురు గుమాస్తాలు కావలెను. 20 తేది లోగా అప్లికేషనులు పంపేది.

బొమ్మెన
సుబ్రహ్మణ్యం అండ్ సన్సు,
సంతపేట — నెల్లూరు

హస్తసాముద్రికం ప్రశ్నలు

మీ భవిష్యత్తు తెలుసుకోవాలంటే ఎ. పుల్లారెడ్డిగారితో సంప్రదించండి.

పూర్తి అడ్రసు:-
బీవర్సు కాలని,
తుమ్మలచర్ల రంగయ్యనగర్,
లక్ష్మీపురం - నెల్లూరు 2.
స్టోన్‌హవుస్‌పేటపోస్టు.

వేలం నోటీసు
దొనకొండ (RS) పంచాయతీ
నెల్లూరు జిల్లా

R. O. C. No. 33/66. D. 9-3-66

1966-67 సం॥మునకు నెల్లూరుజిల్లా, దొనకొండ (RS) పంచాయతీ బస్టాండు, బండ్లమెట్టలు, మార్కెట్టు, పేడ, చెరువు 26-3-1966 తేది ఉదయం 10 గంటలకు పంచాయతీ ఆఫీసులో సదరు పంచాయతీ సర్పంచ్‌వారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని యాలం వేయబడును. పై వాటికి రు. 50 లు ధరావతు కట్టనిదే ఎవరున్నూ పాటలో పాల్గొనరాదు. మిగత వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

షేక్ సులేమాన్,
సర్పంచ్.
దొనకొండ (RS) పంచాయతీ
నెల్లూరుజిల్లా.

ప్రకటన

కనిగిరి పంచాయతీ - నెల్లూరుజిల్లా.

1966-67 సం॥నకు కనిగిరి పంచాయతీ కూరగాయలమార్కెటు, బస్టాండు, బండ్లదొడ్డి, మాంసపు మార్కెటులపై రుసుము వసూలుచేసుకొను హక్కును 21-3-66 తేది సా॥ 3 గంటల నుండి పంచాయతీ ఆఫీసులో సర్పంచ్ మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఇజార్దారుగారిచే బహిరంగముగా వేలం వేయబడును. మరియు అదేరోజున పగలు 11 గం॥కు 1966-67 సం॥నకు సీలువేయబడిన టెండర్లు ఉదిగువ సమూదువరచబడిన అయిటములకు పైవారిచే పంచాయతీఆఫీసులో టెండర్లు హాజరైన టెండర్దారుల సమక్షంలో 11-30 గంటలకు తెరువబడును. వేలం షరతులు, సెస్లయులకు సంబంధించిన షరతులు ఆఫీసు పనిచేయుకాలములో తెల్సుకొనవచ్చును.

— సప్లయిలు —

(1) సున్నము (2) పిట్టు (3) తవుడు (4) పెట్రోమాక్సు లైటింగు సామానులు (5) కిరసనాయిలు.

వి. వి. కొండయ్య,
సర్పంచ్ మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
ఇజార్దారు - కనిగిరి, 5-3-66.

నెల్లూరు కబుర్లు

విప్రుర్యకుడు

రెండవకారు అనుమతి

ముఖ్యమంత్రి ఆదేశంపై కలెక్టరు-ఎస్. పి. గారలు జాయింటుగా కలిగిరి రిజర్వాయరు నీటివరిస్థితిని చూడడం, కలెక్టరుగారు ప్రభుత్వానికి రిపోర్టుపంపడం జరిగింది. ఈ రిపోర్టు రైతులకు ప్రతికూలంగా వున్నదంటారు.

కాని, ఈరోజు అనధికారికంగా తెలియడంలో ఈసారకూడానాల్ క్రిందరెండవకారుకు అనుమతిస్తూ ప్రభుత్వంవుత్తరువుచేసిందట. ఎకరాలవివరం తెలియలేదు. కలెక్టర్ ఆఫీసుకుగాని, పి. డబ్ల్యు. డి. ఆఫీసుకుగాని ఆ వుత్తరువు యింకా చేరలేదు.

5 ఏండ్ల శిక్ష

దర్శి తాలూకా నతురుపాడువాసి మంగలి పినయ్యను హత్యచేశారనేనేరంలో జిల్లా సెషన్సు జడ్జి శ్రీ కొత్తపల్లి పున్నయ్యగారు దాసరి తిరుపతిస్వామికి 5 పేండ్ల కఠినశిక్ష విధించారు; రెండవముద్దాయి దాసరి వెంకటేశ్వర్లను నిర్దోషిగా వదలివేశారు. ప్రాసిక్యూషన్‌కు శ్రీ శ్రీనివాసులు, ముద్దాయిలపరంగా శ్రీ సారంగపాణి వాదించారు.

ఇద్దరికి జీవితఖైదు

వనుపులేటి గురవయ్యను చంపారనే నేరంలో దర్శి తాలూకా గంగవరం వాసులు తండ్రి కొడుకులయిన వనుపులేటి వెంకటస్వామి, వరిమిసెట్టి రామక్కలకు అడిషనల్ జిల్లాజడ్జి శ్రీ టి. ఎస్. శాస్త్రి జీవితఖైదు విధించారు. ప్రాసిక్యూషన్‌కు శ్రీ కొండా రామచంద్రారెడ్డి, ముద్దాయిల పరంగా శ్రీ ఎస్. రంగనాథం వాదించారు.

సానుభూతి

కానమడుగువాసి, మండలాంతర కంట్రాక్టరు, సహృదయుడు, స్నేహపాత్రుడైన శ్రీ గండవరపు రాధాకృష్ణారెడ్డిగారి తండ్రి శ్రీ నాగిరెడ్డి 9 తేది దివంగతులైనారు. రాఘయ్యకు, వారి కుటుంబానికి మా సానుభూతి.

• • •

నెల్లూరు ప్రముఖ న్యాయవాది, సాహిత్యప్రియుడు - పోషకుడు, వృద్ధాప్యంతో, అనారోగ్యంతో, పుత్రశోకంతో క్రుంగిపోయివున్న శ్రీ తూములూరు శివరామయ్య పంతులుగారికి భార్యా వియోగం కలిగింది. పంతులుగారికి మా సానుభూతిని తెలియజేస్తున్నాము.

• • •

కాల్వరిబాప్టిస్టుచర్చి పాస్టరు రెవరెండ్ సి. ఎల్. జీవరత్నంగారు 2 తేది క్రీస్తు సాన్నిధ్యాన్ని పొందారట.

లేడీస్ క్లబ్

లేడీస్ రిక్రియేషన్‌క్లబ్‌గా నామాంతరం పొందిన సుదర్శనమ్మ మహిళాసభ 35వ వార్షికోత్సవం శ్రీమతి జీవనలత శ్రావణకుమార్ అధ్యక్షతన క్షుణ్ణంగా, కలర్‌ఫుల్‌గా జరిగింది. స్కూల్ల అధికారిణి శ్రీమతి టి. పద్మావతమ్మ బహుమతులు పంచారు.

క్లబ్ కార్యవర్గానికి శ్రీమతి జీవనలత అధ్యక్షురాలుగ; రేబాల దమయంతీదేవి ఉపాధ్యక్షురాలుగా; పి. సుశీలాదేవి కార్యదర్శిగ; శమంతకం సహాయకార్యదర్శిగా; విమలాదేవి ట్రెజరర్‌గా ఎన్నుకోబడినారు.

జన్మహక్కు

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖోద్యోగులు అన్నపూర్ణాబా వ్య లోధక మైన "జన్మహక్కు" నాటకను చాల చక్కగా ప్రదర్శించారు - నెల్లూరులో, మహమ్మదాపురంలో. నెల్లూరులో హరిజన బంధువైన శ్రీ పెసుగ పట్టాభిరామరెడ్డి అధ్యక్ష్యం వహించారు. మహమ్మదాపురంలో పది హేనువేలమంది వర్పి నా టకాన్ని చూడారట; శ్రీ దొడ్ల సుబ్బారెడ్డిగారు ఆహూతులుకాగా, శ్రీ బత్తెనవెంకురెడ్డిమంది ఏర్పాట్లుచేసి ప్రశంసలు పొందారు. ఇది ప్రతి ముఖ్యగ్రామంలో ప్రదర్శించదగింది. జిల్లా హరిజన సేవాసంఘంవారు జిల్లాలోని ఇతరచోట్ల కూడా ఏర్పాటు చేయడం బాగుంటుంది.

క్రీడలు

మొట్టమొదటిగా నెల్లూరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి టెన్నిస్‌పోటీలు జరుగుతున్నాయి. టెన్నిస్‌ఆటలో అతిరథులు, మహారథులు అయిన ఆంధ్ర ఆటగాళ్లువచ్చి ఆడుతున్నారు. క్రీడాస్థలం నెల్లూరు ఆఫీసర్స్‌క్లబ్. 7 తేదినుండి 13 తేది దాక కొనసాగుతాయి. రోజూ ఉదయము, మధ్యాహ్నంకూడా ఎడతెరిపి లేకుండా జరుగుతున్నాయి దూరమైనా వెళ్లిచూడండి. ఫైనల్సు 13 తేది, అయినా మిస్‌చేయకండి.

టెన్నిస్ వీరులు

మొన్ననే గుంటూరులోజరిగిన టెన్నిస్ టోర్నమెంట్సులో నెల్లూరు వెటరన్సు తరపున శ్రీయుతులు తోహరిల్లా, బాబూరావు గార్లు జీముపెళ్లి పైనల్సులో గెల్చుకొచ్చారు. టెన్నిస్‌ఆటలో నెల్లూరులో బాగా నుగ్గిన ముదునలులైనా వీరిని టెన్నిస్‌వీరులనేఅందాం.

హోటళ్ల బాధ

పర్కర్సు ఎర్రజండా సత్యాగ్రహంతో నెల్లూరులో హోటళ్ళు మూసివేయవలసిన పరిస్థితి కలుగుతుందా అనిపిస్తుంది. అనంతరామయ్యగారూ! ఏమిటండీ ఎడతెగని ఈ రభస?

వారం వారం
(2 వ పేజీకొరవ)

నివారణకొరకు ఈ రూల్సు.

కాని, దేశభక్తులు, ప్రజల ఆదరాభిమానాలకు పాత్రులైనవారెందర్నిగూర్చి ప్రస్తావిస్తేమాత్రమేమి? అది మన (ప్రజల) పార్లమెంటేగదా!

సావర్కార్ చర్య ఒకటి, పుస్తకాలు రెండు సుప్రసిద్ధము. మార్సెల్సు రేవులో ఓడదూకి సముద్రంలో యీది ఫ్రెంచి గడ్డమీదకు ఆయనచేరి, స్వేచ్ఛనుపొందేలోపల బ్రిటిష్ పోలీసుల బంగారపు లోకానికి లొంగిన ఫ్రెంచి రక్షకభటుని ద్రోహంవల్ల పతకం తప్పింది. ఆ ద్రోహానికి తదుపరి ఫ్రెంచి ప్రభుత్వం శిక్షించిందని విన్నాము.

ఆయన గ్రంథాలు: (1) ప్రథమ స్వాతంత్ర్యయుద్ధం (1857) (2) హిందూపద-పాదషాహీ, రెండవగ్రంథంలో మహారాష్ట్రుల 'ఢిల్లీ దలో' గావించిన వైనం.

శుద్ధి, సంఘటన పద్యమాలకు ఈయన మూలపురుషుడు. ఆర్. ఎస్. ఎస్. తత్వానికి నాందివల్కినవాడీ మహనీయుడు. మాకా తత్వం గిట్టదని పాఠకులెరుగుదురు. అయినప్పటికీ, ఆ తత్వాన్ని, దాని అనుయాయులను అర్థంచేసుకోగలము.

సావర్కార్ వ్రాసిన రెండుగ్రంథాలు రెండు దృక్పథాలు. మన రాజకీయాలలో వచ్చిన ఈ మార్పు చాలమంచిదని మేమనము. కాని, దానిని లక్ష్యపెట్టక, దేశవిభజన తెచ్చిపెట్టుకున్నా మొదలు నెత్తిమీదకు. దాని ఫలితాన్ని అనుభవిస్తూనే వున్నాము.

బలమైన, పరిపూర్ణమైన, జాగృతమైన జాతీయభావాన్ని మూడు మూర్తులా రూపొందించి, అందుకనుగుణమైన శక్తులన్నింటినీ గాంధీఉద్యమం తనలో కల్పుకోలేకపోయింది. గాంధీ అస్తమయానంతరం పరిస్థితి మరింత అధ్వాన్నమైనది.

సావర్కార్ జీవితం నేర్పే పాఠమేమనగా:- జాతీయవాదులు జాగరూకులై మెలగి జాతీయశక్తులన్నింటిని తమలో యిముడ్చుకోగల శక్తిని సంపాదించవలెను.

శ్రీ కళ్యాణరావు
(మొదటి పేజీ కొరవ)

వుంటున్నారు. వారివయస్సు 70 సంవత్సరాలుంటుంది. ఇరువురు కుమార్తెలు, మనుమలు, మనుమరాళ్లు వున్నారు.

శ్రీ కళ్యాణరావు సంపన్న కుటుంబీకుడుగావుండి, తన జీవితాన్ని దేశసేవకు అర్పించదమేకాక, తన యావదాస్తిని జమీందారీ పద్యమానికి త్యాగంజేసిన మహనీయుడు. స్వాతంత్ర్య పోరాటంలో రెండుసార్లు జైలుశిక్ష అనుభవించారు. జమీందారీ ఉద్యమరోజులలో, వెంకటగిరిలో నిలపెట్టుకొనుటకుకూడా అవకాశం లేనప్పుడు, తన గృహాన్ని సభాస్థలిచేసి, ఆ ఉద్యమానికి అండగానిలిచి, జమీందారు ఆగ్రహానికి గురియై, ఆస్తిని కోల్పోవలసి వచ్చినా అచంచలంగానిలచి, ప్రజలకొరకు పేదరికాన్ని కొనితెచ్చుకున్న గొప్ప వ్యక్తి శ్రీ కళ్యాణరావు. తాలూకాబోర్డు అధ్యక్షుడుగా, జిల్లాబోర్డు సభ్యుడుగా పని జేసినవారు. వారి ఉత్తరక్రియలు 16, 17 తేదులలో వెంకటగిరిలో వారి దౌహిత్రుడు, రైల్వేపోలీస్ సూపరింటెండెంటు శ్రీ కె. విజయరామరావు నిర్వహిస్తారు.

శ్రీ కళ్యాణరావుగారి పవిత్రాత్మకు అంజలి ఘటిస్తున్నాము. వారి ఆత్మకు సర్వేశ్వరుడు శాంతిని ప్రసాదించుగాక! వారి కుటుంబానికి, ఆత్మబంధువర్గానికి మాగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

శివారెడ్డి పద్యాలు

కళాశాల వార్షికోత్సవం

విడవలూరు గొప్ప విద్యార్థిబొందిండి
పొన్నలూరు రెడ్డి ప్రొద్దులమున
కానికార్యమేది? కలవారు అనుకుంటె
కనికరిస్తె పద్దికానులిస్తె!

వార్షికోత్సవమ్ము వైభవోపేతంగ
వుంది అద్భుతంగ, వూరిబయట
పాఠశాలముందు పందిట్లొ శీనయ్య
పంది పెట్టినాడు ప్రయిజాతెల్ల.

జరిపినారు గోష్ఠి, నెరపారు నమ్మేళ
నమ్ము కవులనిలచి నాటిదినము,
అయితె వస్తులేదు ఆకారణముచేత
కవుల సత్కరీల కట్టబెట్ట!

అచట గొప్పగొప్ప అచార్యులున్నారు,
కణువుదీర్చ స్కూలు కట్టడమ్ము,
పెరగలేదు ఏమొ పిల్లకాయలసంఖ్య
హాస్టలుంటె స్టూడెంట్లు అధికమౌను.

దొడ్లోరి పెళ్ళి

దొండవందు బుద్ధి దొడ్లోరి అమ్మాయి
అమృతమ్మ మిగుల అందగత్తె,
బసివిరెడ్డి కొడుకు బిసిమిలంగారమ్ము
వంచదార తేనె మందిక్యాల్లి!

సహపేశ టీలు కాఫీ ఫలారాలు
గరమసాలబెట్టి మాటుగుంటి
తీడిపప్పు, వడలు చిన్న మోతాదైన
తనివితీరా పెప్పి తక్కువైన!

నిరాహారదీక్ష

టీనకమ్మునిస్టు సిబ్బంది, లెప్టిస్టు
సుందరన్నగారి బందుకోటి
పంపలాది మొన్న పక్కప్రొద్దుటూరు
పట్టినారు దీక్ష పైసలిష్ట!

పెద్దదైపోయింది, పెరిగిపోతూవుంది
యుండియాలో కలుపు ఉండికొంత,
వస్తువంటెమేలు ప్రతివాడు యీలాగి
వీలుచూడుకోని విడిచిపెట్టు!

పంచాంగం

నూతనగృహప్రవేశమునకు సుదినము

మార్చి 23 తేది సంవత్సరాది రాత్రి 4 వ జామున నవీన గృహప్రవేశము చేయుట నిరంతరము లక్ష్మీకరసౌభాగ్యములు జరుగుచూయుండును.

సంవత్సరాది ఆచరణ

23-3-66 తేది ఉదయం 10-30 గంటలలోగా అభ్యంగన, దైవపూజ, నింబకుసుమభక్షణ కార్యక్రమాదులు ఆచరించుట చాల శ్రేయోదాయకము.

మార్చి తిథులు

12 శని	షష్ఠి	రా.	9-56	గం.వ
13 ఆది	సప్తమి	రా.	9-51	గం.వ
14 సోమ	అష్టమి	రా.	10-51	గం.వ
15 మంగళ	నవమి	రా.	11-17	గం.వ
16 బుధ	దశమి	రా.	12-32	గం.వ
17 గురు	ఏకాదశి	రా.	1-56	గం.వ
18 శుక్ర	ద్వాదశి	రా.	3-39	గం.వ

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

ఇండ్లస్థలం అమ్మబడును

కావలిబీచర్సు కాలనీకి ఉత్తరంగా రైలు స్టేషనుకు పడమరగా కాలేజీ ప్రహరీ కట్ట దానికి తూర్పున 40 గజాల దూరంలో ఉండే 78 అంకణముల ఖాళీస్థలము అమ్మబడును. వలయువారు క్రిందివారిని సంప్రదించండి.

ఎ. సర్వేశ్వరరావు,
కొత్తపాలెం,
వయా కోట - నెల్లూరుజిల్లా.

నెల్లూరు సబ్ కోర్టులో

ఓ. యస్. నెం. 22/1959 నెల్లూరు.

పెనుమల్లి దయాకరరెడ్డి —వాది.
పెనుమల్లి రమణారెడ్డివగైరా —ప్రతివాదు

నేను రిసీవర్‌గా మ్యానేజ్‌చేయు యీ క్రింది షెడ్యూలు భూములను యేకసాలు కవులుకు 1376 ఫసలికిగాను 20-3-66 తేదిన నాదే వీరంగుంట గ్రామములో సాయంత్రము 3 గంటలకు పోతరాజు దేవాలయము వద్ద బహిరంగముగా యాలము వేయబడును.

భూముల షెడ్యూలు:-

కోవూరు తా॥ వీరంగుంట గ్రామంలోని:-

S. No. 56-A	రులో	య	0—65 ఙ
56-B	రులో	య	2—18 ఙ
57-A	రులో	య	1—30 ఙ
57-B	రులో	య	1—05 ఙ
58	రులో	య	2—00 ఙ
59	రులో	య	2—92 ఙ
60	రులో	య	2—55 ఙ
62-1	రులో	య	0—46 ఙ
64-B	రులో	య	0—48 ఙ
64-C	రులో	య	0—43 ఙ
64-D	రులో	య	0—02 ఙ
	కుల్లు:-	య	14—04 ఙ

మాగాణి.

S. No. 62-2	య	0—09 ఙ

శిస్తుఖాస్తి మాగాణి.

కుల్లు:-	య	14—13 ఙ

మాత్రము.

—Md గౌస్ అలీ,
అడ్వకేటు - రిసీవరు.

బ్యాంకుకు బురిడీ

(మొదటి పేజీ తరువాయి)

దగ్గర సంతకాలు లేనప్పుడు అంత పెద్ద మొత్తం ఎట్లా ఇచ్చారో ఆశ్చర్యం! చెక్కు చూడగానే సుమాస్తాకు అనుమానం కలిగినప్పుడు, అకౌంటెంటు ఆక్షేపించినపుడు, ఏది చెప్పినా అతను చెక్కును పాసుచేయుటకు అంగీకరించనపుడు, పాస్ చేయడమనేది మరీ ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది; అసాధారణ విషయంగా కనబడుతుంది. సెక్రెటరీకి అనుమానం కలుగక కాదు కాని; అనుమానాన్ని కూడా అణచుకొని పాస్ చేయుటకు ప్రబలమైన కారణం అధ్యక్షుని ఒత్తిడి తప్ప మరేమీకాదు.

శ్రీ వెంకటరెడ్డిగారు అది ఫోర్జరీచెక్కు అని తెలిసి ఉద్దేశపూర్వకంగా పాస్ చేయమని ఒత్తిడి తెచ్చారని ఆరోపించలేము, అది అనుచితం కూడా. కాని; బ్యాంకు సిబ్బంది గట్టిగా ఆక్షేపించినపుడు వారు అదేమిటో పరిశీలించి, ఆలోచించి ఆదేశించవలసింది. సిబ్బంది అనుమానపడి నప్పుడు ధృవపరచుకొని ఆ పిమ్మట ఇవ్వమని చెప్పవలసింది. కాని అవేమీ లేకుండా ఒత్తిడి చేయడంవల్ల, తనక్రింది తాబేదారు లేమిచేస్తారు? అధ్యక్షుడంతటి వాడు హామీయిస్తున్నపుడు వారేమి చెప్పగలరు? అయితే వారి ఒత్తిడికాని, హామీకాని వ్రాతపూర్వకమైనవేకాని, కాగితంమీద కనపడేదికాదుగదా!

ఆ ఫోర్జరీచెక్కు తెచ్చిన వ్యక్తి ఒక పంచాయతీ అధ్యక్షుడు కావడం; 7 తేది ప్రైవేరీ ఎన్నికలో అతనూ ఓటరుకావడం; అతను అప్పటివరకు తమవర్గం వారిక్యాంపులో వుండడం – ఈ కారణాలతో శ్రీ వెంకటరెడ్డిగారు బ్యాంకు అధ్యక్షుడుగాగాక, రాజకీయ నాయకుడుగా వ్యవహరించారా అనిపిస్తుంది. ఏమైతేనేమి శ్రీ వెంకటరెడ్డిగారు దోహ్యం కలిగించుకోకుంటే, ఆరోజు ఆ చెక్కు పాస్ అయివుండదనేది మాత్రం వాస్తవం.

సెక్రెటరీ జాబు

చెక్కు పాస్‌చేసినవెంటనే సెక్రెటరీ బి. డి. ఓ. కు ఒకజాబువ్రాశాడని; రూ. 29,200 ల చెక్కు డ్రా చేయబడిందని, దాన్ని ధృవపరచవలసిందిగా వారు అందులో కోరారని; కాని ఆ జాబు బి.డి.ఓ చేతిలో పడకముందే అదృశ్యమైందని ఒక వదంతి. దీని యదార్థం సెక్రెటరీ ఒక్కరికిమాత్రం తెలిసివుంటుంది. అవిధంగా జాబువ్రాయడం వాస్తవమైతే, ఆ చెక్కు విషయంలో అనుమానంవుండబట్టే, అధ్యక్షునిమాటను త్రోసివేయలేక పాస్‌చేసినా, మనసు డోలాందోళితంకాబట్టే, వారు అవిధంగా బి. డి. ఓ. గారికి వ్రాసి వుంటారని వూహించవలసివుంటుంది.

సెక్రెటరీగారు వ్రాశారనిచెప్పబడే పుత్తరము తనకు అందకపోయినా; అలాంటి వదంతి తనచెవిలో పడినందువల్ల బి. డి. ఓ. గారే బ్యాంకుకు ఒకజాబు వ్రాశారని, అందులో తాను చెక్కుయిచ్చింది రూ. 9,200 లకేనని స్పష్టంగా వుదహరించారని ఒకవార్త. బి. డి. ఓ. గారి ఈ జాబు చూచినతర్వాతే బ్యాంకు వర్గాలలో కలకలం, కలవరం ప్రారంభమైనట్లు చెప్తున్నారు. 8 తేది బి. డి. ఓ. గారే స్వయంగా బ్యాంకుకుపోయి చెక్కు వగైరాలను పరిశీలించి, బ్యాంకు అధికార్లతో మాట్లాడివచ్చారటకూడా.

కలెక్టరుకు రిపోర్టు

ఈ ఫోర్జరీ విషయం బి. డి. ఓ., జిల్లా పరిషత్తు ఛైర్మన్ శ్రీ చంద్రశేఖరరెడ్డి గారలు కలెక్టరు దృష్టికి తీసుకపోయారని; వారు జి. వి. కార్యదర్శి వగైరాలను ఈ విషయాన్ని పూర్తిగా పరిశీలించి నివేదిక యివ్వమని ఆదేశించారని; వారు నివేదిక యిచ్చిన తర్వాత ఏచర్య తీసుకోబడేదీ తెలుస్తుందని అంటున్నారు. ఏదైనా ఈ మోసం బయటపడి ఇన్ని రోజులైతే ఈ నాటివరకుపోలీసుకుకూడా రిపోర్టుచేయబడలేదు.

డబ్బుకట్టించే ప్రయత్నం

ఆ సుందరరామిరెడ్డిపైన చర్య తీసుకోవాల అనేదానికంటే, అతనిచేత ముందు ఆడబ్బు కట్టించివేయాల అనే ప్రయత్నం అన్నివైపులనుండి ఎక్కువగా కనబడుతుంది. డబ్బు కట్టేసినప్పుడు నేర తీవ్రత తగ్గుతుందని; తమతప్పు కానిదానికి అనవసరంగా ఇందులో దిక్కుతున్న కొందరు భావిస్తున్నట్లున్నది.

సదరు సుందరరామిరెడ్డి 10 తేది గూడూరు ఆంధ్ర బ్యాంకులో 14 వేల రూపాయలుకట్టి, నెల్లూరు సెంట్రల్ బ్యాంకు పేరుతో డిమాండు డ్రాఫ్టు తీసుకున్నాడని, దాన్ని కొందరకు రూపించనుకూడా రూపించాడని, తాను ఎక్కువగాడ్రాచేసిన 20 వేల రూపాయల మొత్తంలోకి దాన్ని జమకట్టబోతున్నట్లు చెప్పాడని చూచినవారు, విన్నవారు చెప్తున్నారు. కాని ఇక్కడ సెంట్రల్ బ్యాంకులో మేము విచారించగా ఇంతవరకు (11 తేది పగలు 11 గంటలవరకు) ఆ డ్రాఫ్టును అతను కట్టలేదని తెలిసింది.

ఇదిట్లావుంటే అతన్ని ఆమొత్తం కట్టకుండా చేయాలనే ప్రయత్నమొకటి ఈ రోజా ప్రారంభమైనట్లు ఒక వదంతి యిప్పుడే మా చెవినబడింది. ఇది ఎంతవరకు నిజమో మేము ధృవపరచుకోలేదు.

ఫోర్జరీ ఎందుకు చేసినట్లు?

ఒక పంచాయతీకి అధ్యక్షుడుగావుండే వ్యక్తికి, ఒక సహకార సంఘాన్ని వృద్ధిచేయను అధ్యక్షుడైన వ్యక్తికి ఫోర్జరీచేసి, డబ్బు గుటకాయస్వాహాచేస్తే, దానివల్ల రాగల పరిణామాలు, కలుగగల ఫలితాలు అంతమాత్రం తెలియదా అని మేము విస్తుపోతున్నాము. అతనికి యింత పెద్ద మోసం చేయుటకు ధైర్యము,సాహసము ఎక్కడిదా అని సంభ్రమపడుతున్నాము. అతనికి ఈ విధంగా యింతఘరానా మోసం చేయవలసిన అవసరం ఏమివచ్చిందా అని అనుకుంటున్నాము. పత్రికలలో బొమ్మలు వేయించుకొని పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుందామనే అభిలాష కలవ్యక్తి; శాశ్వత కళంకాన్ని తెచ్చిపెట్టే యీపని ఎట్లాచేశాడా అని ఆశ్చర్యపడుతున్నాము.

ఇది కేవలం యితనొక్కడే చేసినట్లులేదు. వెనుక కొంతమంది ప్రోత్సాహకులు, సహాయకులు వున్నట్లుంది. అసలు చెక్కును దిద్దడంకూడా యితను స్వంతంగా చేసినపనికాదని, ఇతను చేయలేడని, యింకెవరో చేసిందని అంటారు. ఈ సందర్భంలో ఒకరిపేరు ప్రముఖంగా వినబడుతుంది. కాని నిజం తెలియకుండా పేరెట్లా బయటపెట్టడం? సుందరరామిరెడ్డికూడా తాను చెప్పదుమాటలువిని ఈపని చేశానంటాడట. పాపం!పాలుత్రాగే పసికందు కదా!

డబ్బు ఏమిచేశాడు?

సుందరరామిరెడ్డి ఇంతడబ్బును రెండురోజుల్లో ఏమిచేసినట్లు? అసలు ఈ విధంగా మోసంచేసిన విషయం సుందరరామిరెడ్డే తనకు తానుగా బయటపెట్టుకున్నాడట. అంతవరకు ఎవరికీ తెలిసినట్లులేదు. తాను ఎవరికి ఎంతెంత చేబదులుగా ఇచ్చిందికూడా అతను వివరించాడట. వారి అవసరానికే తానివిధంగా చేయవలసి వచ్చిందంటాడట. క్షమించి సాయపడమని ప్రాధేయపడతాడట. ఇతను చెప్పేవారందరూ రాజకీయవాదులు; మొన్నటి గూడూరు ఎన్నికతో సంబంధం కలిగినవారు కాని,ఇంతపాపానికొడిగట్టేదేమి కలిగిన మనిషి మాటలు నమ్మడం ఎట్లా? ఎవరివద్ద వారిమాటలు చెప్పడని ఎట్లా? కొందరు చెప్పడం ఈ డబ్బుతీసుకొని నెల్లూరులోనే ఉదయవెల్లి పున్నగనును కొంత తెల్లింది తీసుకున్నాడని, మరికొన్ని అప్పులు తీర్చుకున్నాడని అంటారు. 7 తేది సాయంత్రం సుందరరామిరెడ్డి ఒకరితో చెప్పడంలో 19,200 ఇయిపోయిందని, 10 వేలు వున్నదని, అది కట్టవలసినదని, మిగతది తర్వాత కడతానని, చెప్పాడంటారు. ఏది నమ్మడం? అసలు మనకు అతను ఆడబ్బు ఏమిచేశాడనేదాంతో అవసరమేముంది?

కాని దీన్ని కొందరు రాజకీయాలకు ముడిపెడుతున్నట్లుంది. తమ రాజకీయ ద్వేషాన్ని ఈవిధంగా వెళ్లగక్కుకుంటున్నట్లుంది. తమ రాజకీయ ప్రత్యర్థులను ఈవిధంగా స్యూనత పరచచూచేట్లుంది. ఈ సుందరరామిరెడ్డి ఈడబ్బులో చంద్రశేఖరరెడ్డిగారికి 5 వేలు ఇచ్చాడని శీతల మందిర టెలిఫోను పలకడం విన్నాము. ఇంకోవ్యక్తి అనడం విన్నాము. మొత్తాన్ని రెడ్డింది ప్రచారం చేయడం చదివాము రాజకీయంగా విరోధాలుండవచ్చుకాని, నిర్హేతుకమైన ఇలాంటి అపవాదులు వేయడం నీచము, హేయముకూడా. బ్యాంకు అధికారులు చెక్కును నిరాకరిస్తే, డబ్బివ్వమని సిఫారసుచేసింది, ఒత్తిడి చేసింది బ్యాంకు అధ్యక్షుడు. తమకు అనుకూలుడు, విశ్వాసపాత్రుడు అనుకుంటేతప్ప బ్యాంకు అధ్యక్షుడు అతని చెక్కు విషయంలో అంత శ్రద్ధ చూపడుగదా! బ్యాంకి అభిమానవర్గంలోనివాడి సంబంధం జి. ప. ఛైర్మెన్‌తో ఏవిధంగా వుంటుంది? ఈమాత్రం ప్రజలు ఆలోచించలేరా? ఎవరిమీదనో ఏవేవో నిందలువేస్తే నమ్మేస్తారా? ఆధారంలేకుండ, సాక్ష్యం లేకుండా ఇలాంటి విషయాల్లో రాజకీయ ద్వేషాలతో ప్రత్యర్థులమీద బురదకొట్టి చూడడం భావ్యం కాదని మాత్రం చెప్తున్నాము.

ఇంకో విషయంకూడా ఇక్కడ పేర్కొనతగివుంటుంది. సుందరరామిరెడ్డి చేసిన ఈ మోసం మల్యవరచబడకుండా వెంటవెంటనే చర్యలు తీసుకున్నది చంద్రశేఖరరెడ్డి. బ్యాంకుకు జాబు వ్రాయవలసిందని, బ్యాంకుకుపోయి వెరిఫై చేసుకోవలసిందని బి. డి. ఓ. ను తొందరచేసింది చంద్రశేఖరరెడ్డి. కలెక్టరుకు నివేదించింది చంద్రశేఖరరెడ్డి. అలాంటి చంద్రశేఖరరెడ్డి సుందరరామిరెడ్డితో లాలూచీ పడ్డాడని అభాండం వేయడం ఎంత దురుద్దేశ్యపూర్వకమో చూడండి. ఇదంతా మేము చంద్రశేఖరరెడ్డిని సమర్థించుటకు తంటాలు పడటంకాదు. ఈ మోసం విషయం తెలిసిన క్షణంమొదలు పరిణామాలను జాగ్రత్తగా గమనిస్తుండబట్టి, మాకు తెలిసిన విషయాలు పాఠకులకు చెప్పక తప్పడంలేదు.

ఏవర్గంవాడు?

సుందరరామిరెడ్డి ఏవర్గంవాడు అంటే, రెండువర్గాలకు కండ్లుగప్పిన కాలాంతకుడనవలసివుంటుంది. ఇతను చంద్రశేఖరరెడ్డివర్గీయుడుక్రిందలెక్క. చంద్రశేఖరరెడ్డి విరివవాన్నికూడా చెంచురామానాయుడు గారి సాన్నిధ్యంలో కురుగొండలో ఆవిష్కరింపచేశాడు. కాని గూడూరు ప్రైవేరీ ఎన్నికలకు సంబంధించి, 2 తేదివరకు తమ క్యాంపులోవుండి, తనకు వస్తాననీ, 2 తేది చెక్కుమార్చుకొనిసనిపోయాడని శ్రీ సి. సి. ఆర్. గోపాలరెడ్డిగారే చెప్తున్నారు. 6 తేది కావోలు తిరుగా ఇతను చంద్రశేఖరరెడ్డిక్యాంపుకు చేరుకున్నాడట. ఎన్నికయ్యేవరకు అక్కడే వుండినాడట. ఇతను తమను మోసగించాడని; తమ క్యాంపులోవుండి, తమ క్యాంపులోని బలహీనులను గమనించి, ఎదిరివారికి దేహాదారం అందజేసి ద్రోహంచేశాడని, ఇతని వల్లనే తమక్యాంపులోని తొమ్మిది ఓట్లు పోయాయని చంద్రశేఖరరెడ్డి వర్గంవారంటారు. బ్యాంకును మోసంచేసిన డబ్బుల్లో కొంత దీనికి ప్రయోగించివుంటాడా అనే అనుమానంకూడా వీరికి లేకపోలేదు. ఇక సి. సి. ఆర్. గోపాలరెడ్డి వర్గంవారుకూడా ఈవిధంగానే అనుమానిస్తున్నారు. కాని సుందరరామిరెడ్డి చంద్రశేఖరరెడ్డికి ద్రోహంచేశానని, క్షమించి సహాయపడమని, ఇంకోవ్యక్తిద్వారాపోయి కోరారట. 9 తేది రాత్రి 9 గంటలప్పుడు ఈ సుందరరామిరెడ్డి మరిద్దరువ్యక్తులతో బ్యాంకు ప్రాంగణంనుండి రావడం కొందరు చూచారు. ఈ పరిస్థితుల్లో అతన్ని మీరు ఏవర్గంవాడిక్రింద జమకడతారో చెప్పండి?

మోసం సుందరరామిరెడ్డిది. తప్పు బ్యాంకుది. దోహ్యం కల్గించుకున్నది శ్రీ వెంకటరెడ్డి. చంద్రశేఖరరెడ్డిమీద దుమ్ము పోసినందువల్ల ఇవి సత్యాలు కాకుండా పోవు. జరుగవలసింది దూషణప్రచారం కాదు- మోసానికితగినచర్య; భవిష్యత్తులో అయినా బ్యాంకులో ఇలాంటిపొరపాట్లు జరగకుండడం. మనం కోరుకునేది అంతవరకే.

స్వర్ణకారుల పేరుతో దాంబ్స్వాహా జరుగుతున్నది. దాన్నిగూర్చి ఇంకోసారి.

—మా. వి.

లోకవృత్తం

(2 వ పేజీ తరువాయి)

చైనాకే భీతికలిగింది అమెరికా తనమీదకు దూకుతుందని; కాని అమెరికా హామీ యిచ్చింది: 'మీపై దండెత్తము. భయం నాస్తి.' ఇంతేగాక అమెరికా మిత్రమండలి కూడా చైనా భరతం పట్టడానికి సిద్ధపడడంలేదు. చైనావలన ఎవరికి ప్రమాదమో వారు ముందుగా రక్షణకు పూనుకుంటే, వారికి తాము సాయపడవచ్చునుగాని, తామే చైనా వ్యాప్తిని అరికట్టడానికి పూనుకునేది లేదని ఆ మిత్రమండలివారు స్పష్టం చేశారు.

అనగా మన చోంట్లకు అది నోటీసు!

. . .

ఈ సందర్భంలో జపాన్‌తో జరిగిన మన చర్చలు సంకల్పశుద్ధిలో కూడినవై యున్నవి. ఆగ్నేయాసియాలో ఒక బలమైన కమ్యూనిస్టేతర కూటమి ఏర్పడుటకు యిది పునాది.

అంటే చైనాతో పేచీ తెచ్చుకోవలెనని అర్థంకాదు. చైనాతో జపాన్ వాణిజ్యం అధికమవుతూ వున్నది.

చైనాలో పేచీలేకుండా, చైనా రాజ్యమనిగాక, తాయ్‌వాన్‌లోవున్న ప్రత్యేక రాజ్యమని చంగ్-కై-షేక్ ప్రభుత్వాన్ని కూడా గుర్తించడం మంచిదని జపాన్ సలహా యిచ్చిందటకూడా.

ఏమైనప్పటికీ, చైనాతో ఎవరికీ తగాదా యిష్టంలేదు. కాని చైనా తగాదాను కొనితెచ్చుకుంటే అందుకు ఫలితం చాల విషమంగా వుంటుందని ఆ రాజ్యం తెలుసుకుంటుంది. — —

ఉద్యోగములేదా?

విచారించవద్దు! మా "టాటాఫినే" టీని కమీషన్‌పద్ధతిపై అమ్ముటకు నమ్మకమైన సేల్సుమెన్ కావలయును. కష్టపడువారికి మంచి అవకాశము - కొద్ది ఖాళీలు మాత్రమే ఉన్నవి. వివరములకు-

M/s Nellore Agencies,
Trunk Road, NELLORE.

నెల్లూరు, కావలి, గూడూరు, కందుకూరు, ఒంగోలులో సబ్ ఏజంట్లు కావలెను.

హెచ్చరిక నోటీసు

కొలత నెల్లూరుజిల్లా, ఉదయగిరి తాలూకా, సుంకెమడకల గ్రామకాపురస్థుడను, ప్రస్తుతం బీహారు రాష్ట్రంలో లేబర్ కమీషనర్ల ఆఫీసులో యిప్పుడు పనిచేయుచున్న పిడుపాటి వెంకటమ్మయ్యగారికుమారుడు పిడుపాటి చెంచురామయ్యఅనే ఈ దిగువ సంతకము చేసిన నేను యావన్మందికి ఇందుమూలకముగా తెలియచేయునది యేమనగా- నాకు (1) పిడుపాటి వీరరామయ్య (2) పిడుపాటి అహోబలం (3) పిడుపాటి రామయ్యలను ముగ్గురు కుమారులు గలరు. నాకు సుంకెమడకల గ్రామంలో యుండు పిత్రార్జితం యిండ్లు – భూములున్ను అందుకు సమీపంలో వుండే వెంకటాద్రిపాళెములో యుండు భూములున్ను వుంటాయున్నవి. సదరు పిత్రార్జితపు ఆస్తియందు నాకున్ను, సదరు నా ముగ్గురు కుమారులకున్ను సమానహక్కుకలిగి ఇంతవరకు అవిభక్తముగా యుంటూయున్నాము. నా పెద్ద కుమారుడైన రామయ్య చిన్నప్పటినుండి అమాయకుడుగా వుంటూ బుద్ధి స్థిరములేకుండా వుంటూవావడములో 1964 జూన్ నెలలో మా సమీప గ్రామముమైన లక్ష్మీపురములో బంగా సుబ్బరామయ్య కుమార్తెతో వివాహము జరిపించినాను. నా కుమారుడు తనభార్యతో మా గ్రామంలో వుంటూరాగా అతని అమాయకత్వమున్ను, బుద్ధిస్థిరములేని సందర్భమును ఆధారపరచుకొని అతని మామ-అత్తగార్లు అతనిని వద్దకు తరచుగాపోతూ అతనిని లోంచుకొని వస్తువులను అక్రమంగా పొందుతూ వున్నందున నా కుమారుడున్ను - కోడలున్ను నావద్దకే 1965 సంవత్సరం అక్టోబరు నెలలో పిలిపించుకొని నావద్ద బిలిమెలలో వుంచుకొనియున్నాను.

1965 సంవత్సరం పలితం మహాస్వాలు జరిపేనిమిత్తం అనగా 1966 సంవత్సరం జనవరినెలలో నా వద్దనుండు సదరు కొడుకు కోడలును బిలిమెలలోనే వుంచి నేను, నా భార్య మా స్వగ్రామము చేరినాము. యీ సందర్భమును ఆధారపరచుకొని మా యిరుకలేకనే నా కుమారుడిని, నా కోడలిని వుభయులను నా వియ్యంకుడు బిలిమెలకు పోయి తమ వద్దకు తీసుకొనివచ్చినట్లుగా మాకు జరిగినది తెలియరాగా అతని గ్రామమైన లక్ష్మీపురంకు పెద్ద మనుష్యులను పంపి, వారిద్దరిని నావద్దకు తీసుకొనిరమ్మని చెప్పిపంపగా మా వియ్యంకుడు వారిద్దరిని పంపుటకు వీలులేదని ఖండితముగా చెప్పినాడు. ఇప్పుడు నాకు రూఢిగా తెలియడంలో బుద్ధిస్థిరములేనివాడున్ను, అమాయకుడున్ను అయిన నా కుమారునివల్ల లేనిపోని వ్రాతలు వ్రాయించుకునే ప్రయత్నంలో వున్నట్లు తెలియుచున్నది. కాబట్టి నా కుమారునివల్ల వ్రాతలు వ్రాయించుకొన్నను, అమాయకుడున్ను, బుద్ధి స్వతంత్రములేని వాడున్ను అయివున్నందున నా కుమారునిగాని మరి యెవరినిగాని నా చట్టవ్యవహారముగాని, వ్యాయ వ్యవహారముగాని బద్ధగించబోలవు - యేమియు చెల్లవు. నా కుమారుడు వుండే పరిస్థితులు లోకులకు యావన్మందికి యిందుమూలకముగా తెలియచేయడ మయినది.

ఇట్లు,
పిడుపాటి చెంచురామయ్య.
10-3-1966.

పసిరికలు -
- కామెర్లు
భయపడవలెదు

మీరు ప్రతి నిత్యమూ
నమ్మకంగా వాడతగినది

నేషనల్
కాఫీపొడి
వక్కపొడి

అన్నిషాపులలోను
లభించును.

* * *

నేషనల్
కాఫీ వర్కు్స్,
స్టోన్‌హౌస్‌పేట–నెల్లూరు

గూడూరు డి॥ ము॥ కోర్టులో

S. C. No. 21 of 1966.

వేలూరు శంకరమ్మ —వాది.

(1) గార్ల నరసయ్య
(2) గార్ల బలరామయ్య —ప్రతివాదులు.
(3) గార్ల లక్ష్మయ్య

పై నెంబరున ప్రతివాదులపై ప్రో నోటు బాకీ నిమిత్తము దావా తేది 2, 3 ప్రతివాదులకు నోటీసుకుగాను 14-3-66 తేదికి వాయిదా వేయబడి యున్నందున వారికి ఆక్షేపణలున్నయెడల సదరు తేదిన పై కోర్టువారి యెదుట పగలు 10½ గంటలకు తెలుపుకోవలెను. లేనియెడల వారి పరోక్షములో తీర్మానించబడును.

—యం. దశరథ రామ్,
వాది అడ్వకేటు.

గుంటూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 450 of 1964.

E. P. No. 311 of 1965.

కొంగర మస్తానరావు —డిక్రీహోల్డరు.
మట్టిడి వెంకటేశ్వర్లు —జె. డెటారు.
డి. హో. తరవు వల్లికేషణ దాఖలు:-

— షెడ్యూలు —

గుంటూరు డి. మంగళగిరి సబ్ డి. లో చేరిన మందడం గ్రామములోని జె. డి. గారి నేలము కావలసిన భూమికి హద్దులు:-

(1) పట్టా నెం. 130, డి. నెం. 294, రు. 19-10-0 ల శిస్తుగలభూమి య 7-84 సెంట్లుకు హద్దులు:- [తూ] మాదికలపూడి నాగేశ్వరరావు [ద] అబారి బసవ పున్నయ్య [ప] పేరం రామయ్య [ఉ] డొంక. యీ హద్దులలోగా యున్న య 7-84 ట్లు శేరిమెరక భూమి.

—సర్కారుధర రూ. 7940/- లు.

(2) డి. నె. 242 రు. రు. 20-6-0 శిస్తుగల య 4-55 సెంట్లు మింజామెరె రు. 10-3-0 ల శిస్తుగల య 2-32 ట్లు భూమికి హద్దులు: [తూ]తోకల సుబ్బయ్య [ద] డొంక [ప] అలూరి మాణిక్యమ్మ [ఉ] వ్యక్తివాది వెంకటేశ్వరరావు వగైరాలు. ఈ హద్దులలోగాయున్న య 2-32 సెంట్లు శేరిమెరక భూమి.

—సర్కారుధర రూ. 3225/- లు.

(3) పట్టా నె. 43 రు, డి. నె. 230, రూ. 11-6-0 ల శిస్తుగల య 2-06 ట్లు మింజామెరె రూ. 5-11-0 ల శిస్తుగల య 1-30 సెంట్లుకు హద్దులు:- [తూ] అలూరి మాణిక్యమ్మ [ద] యర్రమనేని సుబ్బావతమ్మ [ప] యర్రమనేని కృష్ణయ్య [ఉ] యిరువులపాటి కృష్ణయ్య వగైరాలు. ఈ హద్దులలోగ యున్న య 1-30 ట్లు మెరకభూమి.

—సర్కారుధర రూ. 1300/- లు.

నేలము వాయిదా 4-4-66 తేది.

—యన్. చలపతి రావు,
వాది అడ్వకేటు.

రైతులోకం

సున్నంకూడా భూమికి ఒకరకమైన ఎరువే!

అవును, సున్నంకూడా పోషకమైన ఎరువే. సున్నం అంటే కాల్షియం ముఖ్య వ్యవహార పదార్థం. పొటాషియం తర్వాత మొక్కలకు కావల్సిన ముఖ్య మూల ద్రవ్యం. దీన్ని ప్రధానంగా నేలను బాగు పర్చేదానికి వినియోగించడం వాడుకలో వుంది.

సున్నం నేలలోగిననవరను లేక చవుడును విరిచి సాధారణస్థితికి తెస్తుంది; భూమి పదును మొదలైన భౌతికలక్షణాలను పెంపుచేస్తుంది; రసాయనిక ఎరువులను అధికంగా మొక్కలకు లభ్యమయ్యేటట్లు చేస్తుంది; మొక్కల్లో తయారయ్యే విషాలను విరిచివేస్తుంది; భూమిలోని చెత్త-చెదారాలను త్వరితంగా కుళ్లేటట్లుచేసి, యిమిడివుండే ధాతువులను మొక్కలకందేటట్లుచేస్తుంది; పిల్లిపెసర, పులవ మొదలైన పప్పుజాతిపైర్ల పెరుగుదలను, దిగుబడిని వృద్ధిచేస్తుంది.

మొక్కలకు యిన్నివిధాలుగా లాభాలను సమకూర్చి పోషక ప్రధానపోషకపదార్థంగా పనిచేసే సున్నాన్నిగూర్చి మన రైతు సోదరులకు సరిఅయిన అవగాహన ములు (Bases) భూమిలో నిలిపోయి వ్రేళ్ళకందకుండాపోవచ్చు. వర్షాలు కొద్దిగావచ్చే ప్రాంతాల్లోకూడా నల్లరాయి (granite) నుండి యేర్పడిన భూములు నవరగావుండవచ్చు(మెరక ప్రాంతములనుండి వర్షపు నీటికి కొట్టుకొనివచ్చే వల్లవు భూములలో లవణములు లేక పుష్పాలు ప్రవేశించుట చేతగాని, తెల్లరాతిపొరవల్లగాని, సముద్ర తీర సమీపమునను, వృష్టిశేల్ల ప్రక్కల నున్నటువంటి లవణములు పైకుబుకుట చేతగాని భూమి చౌడుబారుతుంది. పొరుదల నీళ్ళలోని మొక్కల పెరుగుదలకు హానికరమైన లవణపదార్థములు భూమిలో నిలిచిగి చౌడుపరచుటకూడ సంభవము.) సున్నాన్ని వాడికూడ క్రమేపీ భూమిలోని చౌడును తగ్గించవచ్చును.

బెంగుళూరులో వేరుశనగ పైరుమీద సాగించిన పరిశోధనలద్వారా సూపర్‌తో సున్నం వేసిన పైరు, (ఎక్కువ) పట్టి సూపర్ మాత్రమే వేసిన పైరుకన్నా ఎక్కువ ఆదాయం యిచ్చినట్లు తేలింది. రాంచి, బీహారులలోకూడా అదేపైరుకు ఎరువులతో సున్నంవేయడంవల్ల సత్ఫలితా

శ్రీ ఆల్తూరు కోటారెడ్డి బి. ఎస్‌సి.

లేకపోవడం శోచనీయమే. సున్నం భూమిలో లోపించినందువల్ల మొక్కలు గిటకబారి, చచ్చి లక్కడక్కడ ఖాళీస్థల మేర్పడి కొన్నిరకాల కలుపుమొక్కలు అధికమవుతాయి. నవరతేలివున్న భూములకు సున్నంవాడడం ఆత్యవసరం. అసలు భూమి నవరతేలడమంటే అభూమి అధికంగా సున్నం కోల్పోయివున్నదనే అర్థం. సున్నం ఐంకమట్టి నేల వుపరిభాగాన్నికూడా అభివృద్ధి పరుస్తుంది.

శీతనేలలు, అతియనుకపొరునేలలు నుండి సున్నం దిగతాభూములకన్నా జాస్తితరుగుపోవడంవలన ఎక్కువ నవరబోతాయి. అమ్మోనియం సల్ఫేటు మొదలైన ఎరువులను నిరంతరం వాడడంవల్ల నేల నవరబోతుందనడంలో సందేహం లేదు. మనంవాడే రసాయనికపు నత్రజని ఎరువులన్నిటికంటె అమ్మోనియంసల్ఫేటు ఎక్కువ నవరకల్గిస్తుంది. యూరియా అతి కొద్ది పులుపును కల్గిస్తుంది. కాల్షియం అమ్మోనియం నైట్రేటు ఏమీ నవర కల్గించదు, సూపర్‌ఫాస్ఫేటుకూడా యింతే.

ఇట్లా నవరబారివున్న నేలలు పలురకాల పైరులకు తగవు. వాటిలోని పులవరం ఆహారపదార్థాలను బంధించి మొక్కలకు అందనీయకుండా చేస్తుంది. ఇట్లాంటినేలలలో విరిగా సున్నాన్ని వాడల్సివుంటుంది. విమైనా సక్రమపద్ధతులలో సున్నాన్ని వాడి అధికోత్పత్తిని సాధించవచ్చునని పరిశోధనలవలన తేలింది.

మనం వేసివున్న పైరునుబట్టి,భూమిని బట్టి ఎంత సున్నంవాడాల్సిందనేది ఆధారపడ్తుంది. నేల ఎక్కువ నవరగావుంటే ఎక్కువసున్నంవాడాల్సివుంటుంది. పైరునుబట్టి, ప్రతివంటకు సున్నపు పదార్థం గ్రహించబడుతున్నదని లెక్కకట్టబడింది. పొగాకుపైరు 350 పౌనుల సున్నంతిసుకొంటుంది. మెక్కజొన్న-220 పౌ, వేరుశనగ-122 పౌ; వరి-80 పౌనుల సున్నం తీసుకొంటుందని తేలింది. వర్షాలు ఎక్కువగావుంటే సున్నం, యితర లవణాధార లిచ్చినట్లు రూఢిఅయింది.

మనభూమిలో నవరకాని, చవుడుకాని వుందాలేదా? అట్లావుంటే దానిని పోగొట్టే దానికి ఎంతసున్నంవాడాలి అనేది భూసార పరిక్షవల్లతెలుస్తుంది. సామాన్యంగా సేంద్రియపు పదార్థం (organic matter) సమృద్ధిగావుండే నేలలకు సున్నం తక్కువగాను, సేంద్రియపు పదార్థం కొంచెంగా వుండేనేలలకు సున్నమెక్కువగాను వాడవల్సి వుంటుంది. ఎకరం అరటిచెట్లకు ప్రతియేటా 6, 7 బస్తాల సల్ఫేటు వేయవల్సి వుండడంవల్ల సున్నం తప్పనిసరిగా వాడాల్సి వుంటుంది.

సూపర్‌ఫాస్ఫేటుతోకాని, నత్రజని ఎరువులతోకాని సున్నం కల్పివేస్తే ప్రయోజనం వుండదు. రెంటికీమధ్య కొన్నిరోజుల వ్యవధివుండాలి. ఒకబస్తా సల్ఫేటువాడితే, సుమారు బస్తా సున్నంతో నేలలో యేర్పడిన నవరను పోగొట్టవచ్చునని సాంకేతిక నిపుణుల సలహా.

వ్యవసాయానికి వినియోగపడేసున్నం, సన్నగాపొడి చేయబడిన మేలురకపు సున్నపురాయిద్వారా లభ్యమవుతుంది. అయితే అందులో సున్నం ఎంత పరిమాణంలోవుండేది ముందు చూసుకోవడం మంచిది.

మనదేశంలో సున్నపురాతిగనులు పలుచోట్ల వున్నాయి. నెల్లూరు జిల్లాలోకూడా శుద్ధమైన సున్నపురాయి లభ్యమవుతున్నది. వ్యవసాయ పరిశోధనల కేంద్రాలందును, పికొద్దిమంది రైతుల భూముల్లోను కాల్చిన సున్నం వాడుతున్నారు. కాల్చని పొడి సున్నపురాయికంటె కాల్చి విరబోసిన రాతిసున్నం పోషకపాతికతగ్గించి వేసుకోవచ్చు. కాల్చిన గవ్వసున్నమైతే యింకా తగ్గించి వేసుకోవచ్చు.

భూమిలో యిమిడివుండే సున్నపురాతిగుట్టలన్నాత్రవ్వి, మెరుగుపరచి, సరసమైన ధరలకు రైతులకందజేసే యేర్పాటు అవసరం. అనేక పరిశ్రమలనుండి త్రోసివేయు

—కొరవ 7 వ పేజీలో



గత 23 తేది గూడూరుతాలూకా కురుగొండ సమాజమందిరంలో జి. ప. ఛైర్మెన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారి చిత్రపటం ఆవిష్కరింపబడిన సందర్భంలో—మంత్రి శ్రీ చెంచురామానాయుడు, శాసనసభ్యుడు శ్రీ సిద్దయ్యనాయుడు, ఛైర్మెన్ శ్రీ చంద్రశేఖరరెడ్డి, గూడూరు సమితి అధ్యక్షుడు శ్రీ ఈపూరు కుమారస్వామిరెడ్డి గారలు చిత్రంలో కలరు.

మంత్రి శ్రీ నాయుడుగారి పర్యటన వార్తావశేషం

[మంత్రి శ్రీ చెంచురామానాయుడుగారి పర్యటనకు సంబంధించి గత వారం పొదలకూరు సభ విశేషాలు మాత్రం ఇవ్వగలిగాము. మిగత వివరాలు సంక్షిప్తంగా దిగువ యిస్తున్నాము. —సం.]

23 తేది ఉదయంనుండి అర్ధరాత్రిదాక ఏకబిగిన గూడూరు-కోటసమితిప్రాంతాల్లో జరిపిన పర్యటన వివరాలు: ఇక్కడకూడా స్వాగత వన్నాహాలు, ఉత్సవ వేడుకలు భారీయెత్తునసాగాయి.

చిల్లకూరువద్ద గాంధీ ఆదివాసిహాస్టల్‌ను సందర్శించి,నాయుడుపేట గడియారస్తంభ శంకుస్థాపనచేశారు. సర్పంచ్ శ్రీ పి. శంకరయ్య, సమితి అధ్యక్షులు శ్రీ కుమారస్వామిరెడ్డిగారలు స్వాగతం చెప్పారు. నాయుడుపేటలో బహిరంగసభ శ్రీ సిద్దయ్యనాయుడు అధ్యక్షతనజరిగింది. నాయకులంతా ఫువన్యసించారు. శ్రీ ఎన్. సి. మాట్లాడుతూ ఇంజనీర్లచేత ఆమోదం పొంది, ఎన్నోళ్లనుంచి మా రావలసియున్న తూపిలిచెర్వు ప్రాజెక్టును దుష్టంతతో శ్రీ పి. సి. రానీకుండా అడ్డుకొన్నారని,సి 50 ఎకరాలో ఆయకట్టుకల్గిన ఆత్మకూరు స్కీముకు కొన్నిలక్షలు వెచ్చింది రూపొందింపచేశారని, ఇవన్నీ యిన్నాళ్ళదాక గరళంమ్రింగినట్లు తాను హోర్చుకొనివుండ వాసని చెప్పారు.

ఓజిలివద్ద రు. 2 వేల వ్యయంతో నిర్మింపబడిన ప్రయాణికుల వసతి గృహానికి మంత్రి ప్రారంభోత్సవం చేయగా శ్రీ ఎజా. సి. పంచాయతీ భవనానికి శంకుస్థాపనచేశారు. శ్రీ పి. సిద్దయ్యనాయుడు అధ్యక్షతన జరిగిన సభలో శ్రీయుతులు కుమారస్వామిరెడ్డి, సర్పంచ్ పి. లక్ష్మినర్సారెడ్డి, కోరాలకత్తివ చిన్నయ్య ప్రభృతులు మాట్లాడారు.

కురుగొండలో రు. 3 వేల వ్యయంతో

—కొరవ 7 వ పేజీలో

Diamond Jubilee Year

THE
CANARA BANKING CORPORATION Ltd.,
(Estd : 1906)

Regd. Office: UDIPI.
Adm. Office: MANGALORE

Your Savings at the CORPORATION BANK can help you in 3 ways

* They serve as a safe investment which is not effected by day-to-day fluctuations.

* They provide you with a second source of income by way of earning interest at 4% per annum.

* They enable you look forward to the future with a feeling of absolute security and confidence.

Save money at the CORPORATION BANK and help yourselves.

K. RAMADAS NAYAK,
General Manager.



* * * కొలను బ్రహ్మానందరావు * * *

* ప్రభుత్వం లంచం ఇస్తున్నదట- తానొక్కడే దేశభక్తుడట- రామారావుగారి ప్రసంగం తీరు!
* కస్తూరి శివరావుగారి మరణం- ట్రస్ట్ అవసరం ఇప్పుడైనా గుర్తిస్తారా?

ఆంధ్రప్రభుత్వ లంచం

ఇటీవల ఎన్టీరామారావు హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఒక ఉపన్యాసాన్నిచ్చారు. ఆ ఉపన్యాసంలో క్రొత్తవిషయాలేమీ లేకపోయినా, నాగేశ్వరరావు హైదరాబాద్ వెళ్ళినతర్వాత ఆంధ్రప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్సిడీ, ఇన్‌సెంటివ్‌లనుగురించి మళ్ళీ యిప్పుడు మాట్లాడారు. ఆంధ్రప్రభుత్వము యాభైవేల రూపాయలు లంచం ఇచ్చి నిర్మాతలను హైదరాబాద్ రప్పించుకుంటోందని ఆరోపించారు. రెండోవిషయం తనకు దేశభక్తివున్నదని, అవసర సమయాల్లో ప్రజలకు తోడ్పడు తున్నానని అన్నారు.

ఎప్పుడో మూడేళ్ళనాటి విషయాలను ఈనాడు రామారావు ఎందుకు మళ్ళీ పైకి తీయవలసివచ్చిందో అర్థంకాదు. నాగేశ్వరరావు హైదరాబాద్‌కు వెళ్ళకముందు నుంచీ, మద్రాసులోకూడా ఈ యిద్దరికీ పరోక్షవర్గమూ వున్నదనే విషయాన్ని అందరూ అంగీకరించటంమంచిది. ఈ ఇద్దరూ ఏనాటికైనా కలవకపోతారాలని, ఈ స్పర్థలను పైకిరానివ్వటం మంచిదికాదని పత్రికలవారు చాలకాలంగా చెవకాడారు. అందుకు పత్రికలను అభినందించక తప్పదు. సామాన్యంగా ఏ కాస్త పాయింట్ వున్నా పతాకశీర్షికలను పెట్టే పత్రికలు ఈవిషయమై సంయమనం వహించాయంటే వాటిసేవను అభినందించాలి. కాని ఈ యిద్దరు మహానటులూ ఎక్కడ ఏకమైపోతారోనని భయపడ్డ 'మధ్యవర్తులూ' లేకపోలేదు. వీరి వలనవల్ల యీ నాడు తెలుగుసినిమాపరిశ్రమ ఈ ఇద్దరు హీరోల చేతుల్లో నలిగిపోతోంది.

నాగేశ్వరరావువర్గంవారు- ఒకదశలో రాజీకి ప్రయత్నించినప్పుడు, అది విఫలమైనట్లు ఈమధ్య ఒక వార్త ప్రచారంలోకి వచ్చింది. సారథీస్టుడియోసు వి. వి. వి. సుబ్బారావుగారు 'లీక్'ను తీసుకోవాలని, ఆయనకు నాగేశ్వరరావు సహకారం మొదటినుంచీవున్నది కాబట్టి, రామారావు సహకారంకూడా తీసుకుంటే స్టుడియోను అభివృద్ధిచేస్తూ, హైదరాబాద్‌లో ఫిలిం పరిశ్రమను సుస్థిరం చేయవచ్చుననే ఫూహతో సుబ్బారావుగారు రామారావు గారితో సంప్రదించగా ఆయన అంగీకరించలేదని వినవచ్చింది. ఈ రాజీప్రయత్నాలు విఫలం అయినతర్వాత ఎవరికివారు మిన్నకున్నారు.

కాని- ఇప్పుడు మళ్ళీ రామారావుగారు పాతవిషయాలను చర్వితచర్వణం చేయటంలో అర్థం నాకేమీ కనిపించలేదు.

ఆంధ్రప్రభుత్వం- వ్యవసాయాభివృద్ధికి బావులసబ్సిడీలను యిచ్చినట్లే, ఫిలింపరిశ్రమకు సబ్సిడీయిచ్చింది. ఉత్తమచిత్రాలకు బహుమతులను ఏర్పాటుచేసింది. స్టుడియోనిర్మాణానికి అప్పుయిచ్చింది వీటన్నిటినీ రామారావుగారు 'లంచం'గా లెక్కవేస్తే ఏమనాలి? ఏ ఆశలేకుండా మద్రాసునుంచి నిర్మాతలు హైదరాబాద్ వెళ్ళాలంటే సాధ్యమవుతుందా? దీనిని లంచం అంటే......ఈ తరగతికివచ్చే 'లంచాలు' చాలావున్నాయ్!

రామారావుగారు తనలో దేశభక్తి వున్నదంటారు- దేశభక్తి లేనివారెవరు? ఆంధ్రదేశంలో దేశద్రోహులున్నారందామా? దేశభక్తియుణ్మన్యులకూడా తమకు దేశభక్తివున్నదంటారు. దేశభక్తి ఏఒక్కరి గుత్తసొత్తు కాదుగదా!

రామారావుగారిలో ఆవేశం పాలు ఎక్కువ. తను నమ్మిన విషయాన్ని ఎవరైన ఎదిరిస్తే ఆవేశపడతారు. బహుశా ఆనాడు హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లోకూడా తన 'వేదిక'ని ప్రశ్నించినట్లుగా ఏ పాత్రికేయుడైనా ఒక ప్రశ్న వేయగానే రామారావుగారు ఆవేశపడ్డారేమోనని పిస్తోంది నాకు. లేకపోతే ఆయన అంత బహిరంగంగా బయటపడే మనిషికాదు.

ఇందులో ఎవరుగొప్ప? అన్నప్రశ్నే లేదు. కేవలం ఉపన్యాసాలతో, కీచులాటలతో కాకుండా, ఈ యిద్దరు నటులూ హైదరాబాద్‌లో ఫిలింపరిశ్రమాభివృద్ధికి కృషిచేయటం మంచిది. ఈ యిద్దరి తగాదాలవల్ల హైదరాబాద్‌కు దెబ్బతగిలితే, చరిత్ర వారిని క్షమించదు. ఆ వ్యక్తి చరిత్ర-భారతదేశచరిత్రఅయినాసరే-తిరగవేస్తే-అంతఃకలహాలలోనే మన అభివృద్ధికి ఆటంకం కలుగుతోందనే విషయాన్ని గ్రహించవచ్చు. పొరుగునున్న మద్రాసు రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతోందంటే, వాళ్ళల్లో వర్గాలున్నా, దేశం విషయమై వారంతా ఒకటే-

తమిళ రంగంలోనూ శివాజిగణేశన్, ఎం. జి. ఆర్. వర్గాలు లేకపోలేదు. మన హీరోలకన్నా బలవత్తరమైన వర్గాలే! కాని వారి ఫిలింపరిశ్రమకు దెబ్బకొట్టేట్టుగా వాళ్ళ చర్యలు వుండవు. శివాజిగణేశన్ అమెరికానుంచి తిరిగిరాగానే ఎం.జి.ఆర్. స్వయంగా బ్రహ్మాండమైన స్వాగత మిచ్చాడు. మొన్న 'పద్మశ్రీ' బిరుదు రాగానే ఎం. జి. ఆర్. శివాజీకి సన్మానం చేశాడు. ఆ విశాలహృదయం మనలోనూ వుండాలి. వ్యాపారంలో యిద్దరూ పోటీలు పడవచ్చు. కీర్తిప్రతిష్ఠలకోసం యిద్దరూ పోటీలుపడవచ్చు. కాని రాష్ట్ర శ్రేయోదాయానికి యిద్దరూ కృషిచేయాలి. అప్పుడే ఇద్దరుఅభిమానులూ వారినిఅభిమానిస్తారు.

ఇతర విషయాలలో ఎలావున్నా, హైదరాబాద్ ఫిలింపరిశ్రమాభివృద్ధి విషయమై మన యిద్దరు హీరోలూ ఒక్కతాటి మీద నడిస్తేనే ఫలితం ఉంటుంది. అలా కాకుండా ఒకరు చెన్నారెడ్డిని, మరొకరు రామచంద్రారెడ్డిని పట్టుకుకూర్చుంటే యీ యిద్దరు హీరోలూ రాజకీయ విషవలయంలో పడి, రాజకీయంగా దేశాన్ని ఛిన్నాభిన్నం చేసినట్లే ఫిలింపరిశ్రమనుకూడా ముక్కలు చేస్తారు. దీనిఫలితం ఈనాడు యీ ఇద్దరు హీరోలు అనుభవించలేకపోయినా, వాటిని అనుభవించవలసిన భావితరాలవారు యీ యిద్దరి తప్పుల్ని మరచిపోరు! దానిని చరిత్ర రుజువుచేస్తుంది!

శివరావు మరణం

ప్రముఖ హాస్యనటుడు కస్తూరి శివరావు ఇటీవల పక్షవాతంతో తెనాలిలో ఇహలోకాన్నివీడారు. కమెడియన్‌లకు సినిమా రంగంలో ఒక విశిష్టస్థానం వున్నదని శివరావు నిరూపించుకున్నాడు ఆరోజుల్లో శివరావుకు ఎదురులేదు. 'పరమానందయ్యశిష్యులు' చిత్రాన్ని నిర్మించి ఆర్థికంగా దెబ్బతిన్నాడు. అప్పటినుండీ ఆయన ఆర్థిక పరిస్థితులు బాగాలేవు. నాటకాల్లో వేషాలు వేస్తున్నా, ఆయన బాకీలుతీరే మార్గమే కనిపించలేదు. అవన్నీ ఆయన స్వయంకృతాపరాధాలే!

ఈనాడు ఆయన కుమారుడు కుటుంబ జీవనోపాధికి సహాయాన్ని అర్థించవలసిన స్థితి ఏర్పడింది. ఆ కుటుంబానికి ఎవరు సహాయపడతారో తెలియదు.

ఇలాంటి అవసర సమయాలు యీ పరిశ్రమకు క్రొత్తకాదు. మొన్నిమధ్యనే డాక్టర్ రాజారావు కుటుంబసహాయార్థం కొంతనిధి వసూలుచేసి యిచ్చారు. మొన్న కె. వి. ఎస్. శర్మ చనిపోయాడు. అతని కుటుంబమూ సహాయాన్ని అర్థించేస్థితిలోనేవుంది. ఇప్పుడు శివరావు పరిస్థితి అంతే!

ఇలాంటి పరిస్థితి రాకుండా వుండాలనే నాగేశ్వరరావు జగ్గయ్య తదితరులు 'ట్రస్ట్' ఏర్పాటు చేయాలని, ఇలాంటి కుటుంబాలకు ట్రస్ట్‌లోంచి సహాయాన్ని అందించవచ్చునని యోచించారు. కాని కొంతమంది యొక్క ఆ సత్కార్యానికికూడా రాజకీయాలు సృష్టించి అడ్డిచేశారు!

ఎవరు ఏ ఉద్దేశ్యంతో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటుచేస్తున్నా, అది పదిమందికి ఉపకరించేదైతే అందరూ తోడ్పడవచ్చుకదా. అవసరసమైన ఆ వేళాలకు పోయి ఒక సత్కార్యానికి అడ్డుపడినందువల్ల నష్టపోయిరివరో కీర్తిశేషులు కె. వి. ఎస్. శర్మ, కస్తూరి శివరావుల కుటుంబాలే తెలియచేస్తాయి! ఇక ఆలోచించండి-

Rotary Club, Nellore

Candidates who wish to avail our Technical Training award are requested to meet the President and Secretary at the Nellore Club, Nellore on 16-3-1966 at 5-30 P. M.
Candidates selected for the above award will be given training in foreign countries in techinical courses. Young artisans and techinicians of 21-28 age group are requested to apply.

1966వ సంవత్సరం సినిమాడైరి

ప్రతిసంవత్సరం వి. బలరామరెడ్డి ప్రచురిస్తున్న సినిమాడైరి 1966 ది వెలువడింది. ప్రతిసంవత్సరం ఏదోఒక క్రొత్తదనాన్ని సృష్టిస్తూనేవుంది. ఈ సంవత్సరం 32 మంది నటీనటుల అందమైన బొమ్మలు ఆఫ్‌సెట్‌లో ముద్రించబడినవి. ఇవిగాక, అడ్రసులు, టెలిఫోన్ నెంబరులు, సినిమా ఫోటోగ్రాఫీచట్టం, సెన్సారింగ్ నిబంధనలు, డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీలు యింకా అనేకచిత్రాలు, విషయాలూ, రాసుకునే డైరీ ఉన్నాయి. 280 పేజీల ఈ పుస్తకం రెండువైపులా త్రివర్ణ ముఖచిత్రంతో ముద్రితమైంది. వెల రు 3. కాపీలకు భారత్ డిస్ట్రిబ్యూటర్స్, 2/25 ఎడ్వర్డ్ ఎలియట్స్‌రోడ్, మైలాపూర్-1 మద్రాసు 4 కు రాయండి.

రైతులోకం

(6 వ పేజీ తరువాత)

బడిన కుప్పలలోకూడా సున్నంవుంటుంది.

ప్రతియేటా రమారమి యెకరానికి యిరవై కిలోల గవ్వ సున్నము పత్తగుల్లల ద్వారా లభ్యమగుచున్నది.

నేల స్వభావాన్నిబట్టి వొక భూమినుండి వున్నదనుకున్నందాకా వాడుకోవచ్చు. ఎక్కువగా వేయాల్సినపుడు వొకేసారి మొత్తం వేయకుండా సంవత్సరానికొకదఫాగా మూడునాలుగుసంవత్సరాలపాటు వరసగా వేయడం మంచిది. ప్రతిసంవత్సరం అన్నినేలలకు ఎకరానికి వొకటూము సున్నం వేయడంమేలు. నేలను పాడుచేయదు.

సున్నమెంత సన్నగా, సున్నితంగా వుంటే అంతత్వరగా పనిచేస్తుంది. సన్నని సున్నం వాడేటప్పుడు ఎరువువల్లడానికి పక్షంరోజుల ముందుగానేచల్లి బాగాదున్నగానే కల్సిపోతుంది. సిటిలో దున్నడం శ్రేష్టం. ఇట్లా చేయడంవల్ల బాగాకలిసిపోయి పులపరమేమైనావుంటే విరిచివేసి, వేసేపైరుకు ఎక్కువ హానికలిగించకవినియోగపడుతుంది. పైరు నాటేటప్పుడు మాత్రం చల్లకూడదు. పైరు బాగా అతుక్కుండాపోతుంది.

మితవ్యయంతో, అన్నిపైరులకు, అన్నినేలల్లో, సకాలంలో, సరిఅయినరూపంలో, సిఫార్సు చేయబడిన మోతాదులలోవాడి ఎక్కువఫలితాలు పొందేదానికి అనువైన పోషకపదార్థం సున్నం. భూమినిజీవుచేసి అధికోత్పత్తికి దోహదమిస్తుంది.

నాయుడు పర్యటన

(6 వ పేజీ తరువాత)

నిర్మింపనున్న ప్రాథమికోన్నత పాఠశాల భవనపుగదికి, రు. 5 వేలతో నిర్మించనున్న హరిజనవాడ ప్రాథమిక పాఠశాల భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. శ్రీ చంద్రశేఖరరెడ్డి చిత్రపటాన్ని శ్రీ సిద్ధయ్యనాయుడు ఆవిష్కరించారు.

తర్వాత గూడూరు సమితిలో సముత్యాలపాడు, చేడిమాల, విసూరు, చిట్టేడులో ప్రయాణీకుల వసతిగృహాలకు మంత్రి శ్రీ నాయుడుగారు ప్రారంభోత్సవం చేశారు. రు. 26 వేల వ్యయంతో నిర్మించిన కోట జి. వ. హైస్కూలు అదనపు 3 గదులకు మంత్రిగారు ప్రారంభోత్సవం చేశారు. సమితి కార్యాలయంలో శ్రీ సిద్ధయ్యనాయుడు అధ్యక్షతన జరిగిన సభలో సర్వశ్రీ సుబ్బరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కూచిపిటియ్య విషయమై యీ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని గూర్చి మంత్రికి తెలియచేశారు. కుట్టుపనికేంద్రంలో శిక్షణపొందిన 20 మంది హరిజన స్త్రీలకు 'ఉషా' కుట్టుమిషన్లు మంత్రిగారిచే బహూకరించబడినాయి. వెంకటగిరి సమితి అధ్యక్షులు శ్రీ యాదేంద్ర, బి. సి. కొండయ్యగారలు కూడా మాట్లాడినారు.

తర్వాత 18 వేల వ్యయంతో దుగరాజపట్నంవద్ద నిర్మించిన జి. వ. విశ్రాంతి గృహానికి మంత్రిగారు ప్రారంభోత్సవం చేసి వాకాడులోని రాంకృష్ణ సేవాక్షేత్రాలను, విద్యానగర్ కాలేజిని సందర్శించారు. అక్కడి సభలో శ్రీ బి. సి. కొండయ్య మాట్లాడుతూ శ్రీ బాలకృష్ణారెడ్డి చేస్తున్న సేవలను కొనియాడారు.

ఇవన్నీ చూసుకొని నెల్లూరు చేరుకొనేసరికి చేలువజాము అయింది.

చెంచురామానాయుడుగారు తనతిరుగు ప్రయాణంలో పాతల్మిరుగుంట గ్రామాన్ని సందర్శించారు. జి. వ. ఛైర్మన్ శ్రీ చంద్రశేఖరరెడ్డి, వైస్‌ఛైర్మన్ శ్రీ కొండపనాయుడు, శాసనసభ్యులుబి.సి.కొండయ్య, ఆర్. డి. ఆర్., వొక్క లక్ష్మీనర్సారెడ్డి గారలుకూడా మంత్రి వెంట వుండినారు. మంత్రి గౌరవార్థం యేర్పాటైన సభలో పంచాయతీ సభ్యుల శ్రీ కొరిశపాటి గోపాలరెడ్డి సన్మానపత్రం సమర్పించారు.

— మా. వి.

ఇంటి జాగా అమ్మబడును

నెల్లూరు వేదంవారి అగ్రహారములో 'విజయమహల్' ఎదురుగావుండు ఖాళీ 73 అంకణముల ఖాళీజాగా అమ్మబడును. వలయువారు మాతో సంప్రదించండి.

B. KRISHAN RAU,
13/144-1 Mutharajuvari St.,
NELLORE-1.

నెల్లూరు అII డిII మునII కోర్టులో
S.C.S. Old No. 378 of 1965.
New No. 17 of 1966.

పి. ఆదిశేషారెడ్డి ... — వాది.
యం. గురవయ్య — ప్రతివాది.

యం. గురవయ్యగారికి:-

పై నెంబరు దావాలో వాది ప్రాంశరీ నోటునుబట్టి దావావేసి నీకు నోటీసునిమిత్తం వాయిదా 16-3-66 తేదికి వేశియున్నది. ఆ రోజు పై కోర్టుకు పగలు 10 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెల్పుకోవలెను.

— కె. రాజగోపాలరెడ్డి,
వాది అడ్వకేటు.

నెర్వీటాల్

నరముల బలహీనత -
- రక్తపుపోటుకు

బంగారము, మంచిముత్యములు మొదలగు విలువగల వస్తువులతో తయారుచేయబడినది. ఏర్పడిన నరముల బలహీనతతోపాటు హరించి, దక్కని దేహదారుఢ్య మొసగును. నిద్రాభంగ, నిస్సత్తువ, మలబద్ధము, ఛాతీ వణుకు, తలతిరుగుట, పాండురోగము, కాళ్ళ, చేతులు మంటలు, తిమ్మెరలు, చెవిలో ధ్వని, సరిగా నిద్రపట్టకుండుట, గుండెదడ, ధాతునష్టము మొదలగువాని నన్నిటిని నిర్మూలించి, మంచికాంతిని, మనోల్లాసమును కలిగించుటలో మంచిది. మంచిరక్తవృద్ధి చేయును.
8 డా. సీసా రు. 1-14 ప. పై.

ఇండియన్ మెడిసిన్‌హౌస్
విజయవాడ

బ్రాంచీలు: రాజవీధి - నెల్లూరు. రాజవీధి - గుంటూరు. ఐలారు వీధి - వాయునుపేట.

గూడూరు ఎన్నిక

(3 వ పేజీ తరువాయి)

జిల్లాలోని పెద్దరాజకీయ తలకాయలన్నిటినీ పరిచయిస్తుంది.

ఈ ఎన్నిక విషయమై గత వారం మేము ప్రకటించిన రీతిగానే శ్రీ సిద్దయ్య వాయుడుగారు గెల్చారు, శ్రీ పి. సి. ఆర్. గోపాలరెడ్డి ఓడిపోయారు. ఓట్లుకూడా దాదాపు మేము చెప్పినట్లేకినానే వచ్చాయి, సిద్దయ్యనాయుడుగారికి 50, గోపాలరెడ్డికి 33. వీటిలో యీ ఎన్నికలో చేరిన రాజకీయమైన దుమ్ము-దుమారం అంతా ఇంతా కాదు. దాదాపు 30 కార్లుదాకా గూడూరు తాలూకా రోడ్లన్ని విడి విరామంలేకుండా తిరిగాయి. శ్రీ గోపాలరెడ్డి పక్షంగా 'అనం'వారు; గూడూరు స్వతంత్రపార్టీ వారూ రక్తకు వక్తలు పెట్టుకొని నిదాహారాలుమాని పనిచేశారు.

ఎన్నికనాటి దృశ్యంచూస్తే ఆనలు విషయం బోధపడ్తుంది. 7 తేది మధ్యాహ్నం 2 గంటలకల్లా దాదాపు 30 కార్లు, జీపులు గూడూరు పంచాయతినిమితి ఆఫీసు ముందు మోగాయి. లోడ్డు పిడ, చెట్ల క్రింద దాదాపు ఇరవర్గాలుగా వర్గాంతరం ఆడిపిసపడే ఎండలో యిసుకవేస్తే రాలనంతగా వేలదిమంది జనం గుమికూడారు. అతిరథులు, మహారథులు అంతా అక్కడ చేరారు. సిద్దయ్యనాయుడు, వి. వ. చెర్మెన్ నల్లవరెడ్డి చంద్రశేఖరరెడ్డి; వెంకటగిరి ఎం.ఎల్.సి. పాదిలేటి వెంకటస్వామిరెడ్డి, గూడూరు ఎం.ఎల్.సి ఎన్.వికృష్ణారెడ్డి, పొన్నలూరు కోటారెడ్డి, గూడూరు-కోట సమితి అధ్యక్షులు నల్లవరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఈపూరు కుమారస్వామిరెడ్డి ఇత్యాదులలతా పోకవైపు; అనం భక్తవత్సలరెడ్డి, వాగారెడ్డి హరిశ్చంద్రారెడ్డి, సెంట్రల్ బ్యాంకు దేవిడీలో దర్శనమిచ్చే కొందరు పెద్దలు, యింకా కావిడి ట్రెండ్స్ మరికొందరు; కొందరు నెల్లూరు పార్లమెంటరీ వేత్తలు యిం దాయత్యాది అనుచరబృందమంతా మరికొవైపు చేరారు. శ్రీ అనం వెంకటరెడ్డికూడా గూడూరులో ఒక అనుచరుని యింట్లో వున్నారన్నారు కాని ఎన్నిక స్థలందగ్గర మాత్రం కనపడలేదు. పెద్దవి వెంకటకృష్ణారెడ్డిగారు మాత్రం చేతా గా పోక చెట్టుక్రింద చేరారు. ఆశ్చర్యమేమిటంటే గూడూరు తాలూకావారికంటే యీ ఎన్నిక నంబరి నంరంభాలు చూసేదానికి వచ్చినవారిలో నెల్లూరు, కోవూరు, ఇందుకూరుపేట, పొదలకూరు, కావూరు ప్రాంతేయులమంతాలే ఎక్కువగా కనపడ్డాయి. ఆరోజు నెల్లూరు బాలేటికి శెలవురోజుగాకపోయినా పోక కావిడి వి. ఆర్. కాలేజి లెక్చరురుకూడా బజనంలో కనపడ్డారు అంటే యీ ఎన్నిక రావు బల్మీకూడా ఎంతగా ఆకర్షించిందో వూహించుకోవచ్చు.

ఒక వారంరోజులనుంది విడి విరామం లేకుండా కార్లు, జీపులు తిరిగి సప్లయ్ లను చేసుకొని క్యాంపుల్లోకి చేర్చడం జరిగిందంటారు. ఒక క్యాంపు మాజీ సమితి అధ్యక్షులు వేమారెడ్డి రామచంద్రారెడ్డి గారింట్లోను, మరో క్యాంపు కోటలోను యేర్పాటై నిర్వహణలకు అన్ని యేర్పాట్లు చేయబడినాయంటారు. సమితి ఆఫీసులో పోలింగ్ బూతును రెండుక్యాంపులవారూ ప్రత్యేకంగా రెండుగుంపులుగా వచ్చారు కూడా. వీ క్యాంపులలోను చేరకుండా స్వతంత్రంగా కొరడంనుమంచిమాత్రం బయటవుండినారంటారు.

ఒక పెద్ద సమితి ఎన్నికలమ్మడు కనవచే వైతెన్యం, జనసంద్రోహంచూసి హాదరై బిత్తరపడిపోయినట్టున్నాడు ఎన్నికల నిర్వాహకుడు పంచాయతీల ఎక్సెక్యూటివ్ ఆఫీసరు శ్రీ ఎం. వి. సుబ్రహ్మణ్యంగారు. పోలీసుల్ని రప్పించుకొన్నాడు, సమితి ఆఫీసుచుట్టూ కావలా పెట్టించుకొన్నాడు. 50 గజాలదూరంలో పోటర్‌కాని వాదెవడూ ప్రవేశించనియకుండా వరద్భుంది బంబోబస్తు యేర్పాటు చేయించాడు. సమితి సేవన్ వక్తాలు దాఖలుచేయబడిన తర్వాత గాని శ్రీ సిద్దయ్యనాయుడుగారిని లోనికి ప్రవేశించనియలేదు. సరిగ్గా 3 గంటల మీదట రహస్యబోటింగ్ వద్దతిలో పోలింగ్ తతంగం ప్రారంభమైంది.

కోర్టు స్టేలు 3, 1 సర్పంచ్ మరణం యా నాలుగు పోగా గూడూరు తాలూకా మొత్తం 88 మంది సర్పంచ్ లకుగాను 83 మంది సర్పంచ్‌లు పోట్ చేశారు. అంటే 100% పోలింగ్ అన్నమాట! 50-33 పోట్లతో శ్రీ సిద్దయ్యనాయుడుగారు గెల్చారనగానే శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డిగారు వోడిపోయిన సి సి ఆర్. గోపాలరెడ్డిగారిచెవిలో యేదో వూదారు; సి. సి. ఆర్. పోయి సిద్దన్నకు షేక్‌హ్యాండ్ యిచ్చి అభినందనలుతెల్పాడు.

అయితే వొక విశేషం: సిద్దయ్యనాయుడుగారు గెల్చినా, గూడూరు స్వతంత్రపార్టీయులలో సంతోష రేఖలు కానవచ్చాయి. ఇదేమిటయ్యా ఓడిపోయినా గెల్చినట్లు సంతోషిస్తున్నారే అంటే, 'ఆవును మా న్యాంతలలం 20, ఇతర అది కాగలలం మరోఅరడజను; ఇదిగాక మరో ఆరేడు వోట్లు మాకు ఎక్కువ వచ్చాయి గదా. అంటే యీ ఎన్నిక గొడవలో మా పక్షంగా మరో 6, 7 గ్రామాలను మావ దగ్గరగా చేర్చుకోగలిగాముగదా, అందుకు మా సంతోషం!' అన్నారు.

ఈ స్వతంత్రపార్టీవారు ఎంత అల్ప సంతోషులు అని అనిపిస్తున్నా యీ వాదనలో కొంత వత్యం శేకపో శేదు ఇన్నాళ్ళు అధికార రాజకీయాలు 'బానన్న' లోబుల్లో యీ స్వతంత్రియులు మాకాతుపై పోయి, దాదాపు రాజకీయ సన్యాసులుగా ఏదో తమ వ్యాపార సాపార వ్యవసాయాది వనుల్లో నిమగ్నులై పోయినవారు ఇవ్వడు పోరాటంలో ప్రత్యక్షంగా ప్రవేశించి యీ మాత్రం బలాన్ని పుంజుకోగలిగారంటేనంతోషమేగదా అని అనిపిస్తుంది. ఎజ్. సి. చర్చియులుకూడా అంగీకరిస్తున్నారు-తమకు నిజంగా రావల్సిన 5,6 వోట్లు తమకు పడలేదు-అని. ఇది ఎవరి నెల్బు-వోటమి అయినా అనవారు ఎదుర్కొన్న "తొలివరజయం" అని మాత్రం అనడానికి నందేహమేముంది? ఇంకొకవిధంగా నిజం. ఈ ఎన్నిక గత్తరలోపడి బ్రిటిల నవ్వతకూడా మ ఱు మా యమైపోయి వెర్రితలలువేసిన ముకారాజకీయాలు బోణుచేసుకున్నాయి.-మా.వ్ర.వి.

పల్లెలు

(3 వ పేజీ తరువాయి)

సంగం చేశారు. తర్వాత వుత్సవం, అపిమ్మట నటి. పెద్దరాజాగారు ప్రజలు తన వట్టమాపిన ప్రేమానురాగాలకు నమ్రతతో కృతజ్ఞత వెల్లడిస్తూ; కాంగ్రెస్ జగన్నాథ రథాన్ని తమ కుటుంబమూలాగునూ, దేశ సేవ చేస్తున్నామని చెప్పారు. కుమార రాజాగారు ప్రసంగిస్తూ శిస్తులు మితిమిరి పోయాయని, ధాన్యం ధరలు మాత్రం తదనుగుణంగా లేవని, జమీందారీ పాలనలోకంటే, కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతాంగం అభివృద్ధి చెందలేదని చెప్తూ; శ్రీ తిమ్మారెడ్డిగారి వాయకత్వానగల రైతు కాంగ్రెస్‌లో ప్రతిరైతూచేరి, బాగుపడాలని విజ్ఞప్తిచేశారు. తాను, తమ కుటుంబం ప్రజాసేవకు అంకితమైనామని రాజకుమార్ తన ప్రసంగంలో వుద్ఘాటించారు. శ్రీచంద్రశేఖరరెడ్డిగారు రైతుఅనుభవిస్తున్న బాధలను వివరిస్తూ, రైతు నంమాలు విర్వహించుకొని అంధోళన చేయకుంటే, జమీందారుల పాలనలో వచిన బాధలకంటే రెట్టింపుగా కాంగ్రెస్ పాలనలో రైతాంగం బాధపడాల్సివస్తుందని హెచ్చరించారు.

ఈ తీర్మానాలు గావించబడినవి. కలికేపల్లికాల్వకు బత్తలవల్లంవద్ద కట్టిన ఆనకట్టనుండి పోయేపారుదల కాల్వను చేసిగుంట వరకు పొడిగించి, తద ప్రగువుగ్రామాలకు పారుదల వనతి కల్గించాలె (2)పాముల కాల్వకు కళత్తూరువద్ద పాలింగ్ షట్టర్సుతో ఆనకట్ట నిర్మించడంకాకుండ, 2 అడుగుల ఎత్తున ఆనకట్టే నిర్మించి కాల్వలు త్రవ్వవలెను. దీనివల్ల వ్రస్తుతవు అయకట్టు 3 వేల ఎకరాలేకాక, క్రొత్తగా 5 వేల ఎకరాలు సాగుకాగలదు (3) వెంకిచాల్వకు తనయలివద్దవున్న ఆనకట్టను 2 అడుగులు ఎత్తుచేసి, మొదటి కాల్వను 60 అ. వెడల్పుతో రివిట్‌మెంటు చేయాలె. వేటగిరి పాళెం, మన్నారుపోలూరు, వేనిగుంట వగైరా గ్రామాలకు కాళంగినుండి లిఫ్టు ఇరిగేషన్ అనుమతించాలె. (4) స్వర్ణముఖి, కన్నకాల్వలనీరు పారుదలకువ యోగపెట్టాలె (5) నూళ్ళూరుపేటకాలా కాను వెనుకబడిన ప్రాంతంక్రింద వరిగణించి, రాయలసీమవలె అభివృద్ధి కార్యక్రమాలు అమలుజరపాలె (6) ప్రభుత్వ బుణాలకు వడ్డీని తోసివేస్తూ; బకాయిలను వది నమానసాలునరి వాయిదాలలో వసూలుచేయాలని; ఆదనపు శిస్తును మాఫీ చేసి, ఈ పాటికే వసూలు చేసినదానిని చెల్లించవలసిన శిస్తులకింద సరిపెట్టాలె. (7) ఈ సంవత్సరం పంటలు పోయాయి కాబట్టి శిస్తురెమిషన్ ఇవ్వాలె, 1967 మార్చి అఖరువరకు వసూళ్లు ఆపాలె. (8) మార్కిఅఖరువరకు వసూళ్లు ఆపాలె. (8) రసాయనిక ఎరువులమీద కంట్రోలు రద్దు చేయాలె. (9) నీటి జల వాటి పంపకం మార్కెటింగు బాధ్యతనుండి తొలగించి, ప్రతి పిర్కాలో వ్యవసాయశాఖ ద్వారా పంపకం చేయాలె. (9) ప్రతి తాలూకా కేంద్రంలో వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఏర్పాటుచేయాలె. (10) గ్రామ సహకారసంఘ కార్యవర్గ ఎన్నికలను డివ్యూటీ రిజిస్ట్రారే వ్యయంగా నిర్వహించాలె. సెంట్రల్ బ్యాంకు వలనాతో నిమిత్తంలేకుండా, డివ్యూటీ రిజిస్ట్రారుగారే నూతన సంఘాలను వెలయ్‌చ్చాలె. సెంట్రల్ బ్యాంకుకు ఐ. ఏ. ఎస్. సెక్రటరీ అధికారిని నియమించి గ్రామసంఘాలకు ఋణ మంజూరు అధికారాన్ని వారికే యివ్వాలె.

ఇవి ఆ తీర్మానాలు. పేరారెడ్డిగారి రైతునభ మొత్తానికి విజయవంతమైంది. ఇంతకూ పేరారెడ్డిగారు కాంగ్రెసువాది అయినప్పటినా? —ఓ. వి.

కనిగిరి హైస్కూలు రభస

హైస్కూలు ఉపాధ్యాయులలోని ట్యూషన్ల నవ్వర్లు విద్యార్థులమధ్య కొట్లాటగా పరిణమించి, గ్రామంలో ఇందోళన కల్గించి, డివిజ్ పోలీసుదళం రాదలో; కాసిల్దారు - నబ్ ఇన్‌స్పెక్టర్ కృషితో తాత్కాలికంగా నద్దుమణిగింది.

హైస్కూలు బీదర్లలో రెండు వర్గాలున్నాయి. ప్రతిబీదరువద్ద 30, 40 మంది పిల్లలు ట్యూషన్లు చెప్పించుకుంటున్నారు. ట్యూషనుకు దొరికేనేదాని పాస్ కామనే అభిప్రాయం విద్యార్థులలో బాగనాటుకొని పోయింది. శక్తిలేకపోయినా ట్యూషనుకు చేరడం తప్పనిసరి అయింది. ట్యూషన్లు చెప్పే ఉపాధ్యాయులు తమతమ విద్యార్థులకు వరస్పరం మార్కులువేయడం, పాస్ చేయడం జరుగుతుంది. ఉపాధ్యాయుల లోని వర్గాలవల్ల కొందరు విద్యార్థులకు ఈ విషయంలో అన్యాయం జరగడం సంభవిస్తుంటుంది. ఈమధ్య ఒక విద్యార్థి ఒక బీదర్నుగూర్చి తనదైరీలో పిదేదో నమోదు చేయడం, అదైరీ ఆ బీదరువద్దవున్న ఒక విద్యార్థిచేతి దొరకడంవల్ల, దానితో గొడవ ప్రారంభమైంది. 4 తేది ఒకవర్గం లోని విద్యార్థిని, ఇంకో వర్గంలోనివారు కొట్టడం, అతనికి కంటిమీద బలంగా దెబ్బ తగలడం, దానితో ఉద్రిక్తత పెరగడం; ఈ విషయాన్ని పంచాయతి అధ్యక్షుడు వి. వి. కొండయ్యగారు హెడ్మాస్టరుగారికి చెప్పబోతే అపెద్దమనిషి వారిని అవమానంగా మాట్లాడడం, ఆతర్వాత శ్రీ కొండయ్య పోలీస్ రిపోర్టుచేయడం జరిగింది. 5 తేది వుద్రిక్తత మరీహెచ్చింది. ఇరువర్గాలవారు గుంపులు గుంపులుగా కర్రలెత్తుకొని తిరగడం, ఇరువర్గాలమధ్య జరిగిన కొట్లాటలో ఇరువురు విద్యార్థులు గాయపడి, అస్వస్థులుగావడం జరిగింది. నెల్లూరునుండి రిజర్వు పోలీసుదళం రప్పించబడి, పరిస్థితి ప్రశాంతించింది. ఈ విషయంలో వంచాయతి అధ్యక్షుడు కొండయ్య, కాసిల్దారు జయరామరెడ్డి, ఇన్‌స్పెక్టరు బాషాసాహెబు, ఎస్. ఐ. వెంకటేశ్వర రావుగారల కృషి ప్రశంసనీయం. స్థానిక మందికోనం మాటచెప్పలేయిన బాధ్యత గల వంచాయతి అధ్యక్షుణ్ణి బయటకు పామ్మన్న హైస్కూలు హెడ్మాస్టరు చర్య శీఘ్రంగా గర్హనీయమైనది.

6 తేది బీదర్లందరూ కలసికొని, ట్యూషన్లు విరమించి, ప్రశాంతిని కాపాడగలమని గ్రామపెద్దలకు హామీయిచ్చారట. వీటిలో ఇన్నాళ్లైనా ఆమాత్రం జ్ఞానోదయం కలగడం అభినందనీయమే.

కనిగిరి హైస్కూల్లో బీదర్లుగా పాతవందిరూపాయలు దాటనంది వున్నారట. వారిని ఆక్కడనుండి సాగనంపండి, స్కూలు బాగుపడుతుంది. —పాదుడు

అన్నా రెడ్డిపాళెం ఆదర్శం

స్వర్గీయ లాల్‌బహదూర్ విజ్ఞప్తిమేరకు సోమవారం ఒకపూట నిరాహారంద్వారా తనకుటుంబం దింగివిన 30 శేర్లబియ్యాన్ని శేరళ ముదారులకు పంపుటకుగా, అన్నా రెడ్డిపాళెం వీధరు శ్రీ ఎ. రామచంద్రయ్య వి. ఎస్ ఓ. గారి ప్రోదినంజేసి, పంపిపు వుచ్చుకున్నారు.

అనుభవ గృహ వాస్తు శాస్త్రమునకు సంప్రదించండి!

(BUILDING SCIENCE)

వివాహావసరాలలో గృహమే దాల ముఖ్యమైనది. దాని లక్షణములు వాస్తు సిద్ధాంత రీత్యా కాగుగవుండవలయును. లేనియెడల నిర్వహణవిషములు వాటిల్లును. ఇది అన్నియు కలుగకుండ గృహము నిర్మించుకొనవలయునంటే వాస్తు శాస్త్ర రీత్యా నిర్మించడము శ్రేయస్కరము. ఈ వాస్తుశాస్త్రమును ఆమూలాగ్రముగ పరిశీలించి గృహనిర్మాణము, వ్యాపారస్థలములు మొదలైన విషయములను అనుభవముతో దోషములను నివారించి వరిమైన పద్ధతిలోవుంటే విధముగా సలహాలు ఇవ్వగలవారు. సలహాపొందదలచినవారు ఆగద్గురువర్యులు శ్రీభగవాన్ సత్యసాయిబాబా కిష్య పరమాణువు దైవజ్ఞ శ్రీ అక్షింతల మాధవరావుగారిని సంప్రదించండి. సంపూర్ణ సలహాకు రూ 116 లు సమర్పించుకోవలసివుండును.

—: అడ్రసు :—

దైవజ్ఞ – అక్షింతల మాధవరావు,

భరణికోట వెంకటసుబ్బయ్య ఎం. ఎ., బి. ఇడి గారి వారిల్లు,
అత్తలోట అగ్రహారం — నెల్లూరు. టెలిఫోన్ : 196.

The District Sports and Games Meet NELLORE.

The District Sports and Games Council proposes to give assistance to Games and sports club of the District with a view to promote the sports' and games' activities of the District. Such of these clubs seeking such assistance are requested to apply to the Secretary, Sri N. Basavaraju, M.A., B.Ed., District Educational Officer, Nellore, before 5 P.M. on 26—3—66 giving particulars about their organisation

—S. MATHAI,
for President,
District Sports Council,
Nellore.

In the Court of the Subordinate Judge, Anantapur

Original Suit No. 80 of 1965

Tangutoori Sanjeevayya —Plaintiff.

1. Gollapalli Venkatanarasaiah, 2. Gollapalli Lakshminarasiah —Defendants.

To: (D-2) Gollapalli Lakshminarasiah, son of Janakiramiah, C/o Yadalam Co., No. 1. Tata Muthiappan St., Madras.

Please take notice that the above suit filed for recovery of money due under the mortgage dated 26-8-1963, stands posted to 29-3-1966 for your notice at 10 - 30 a. m. failing your appearance the suit will be proceeded exparte.

—G. R. Wiswamurthy,
Advocate for plaintiff.

పెద్దాపురం మునసబు మేజస్ట్రేటువారి కోర్టులో

E. P. No. 6 of 1966

Bellary CivilJudge Court file O. S. No. 137 of 1956

యం. జి. ఆటోమోబైల్స్ —వాది.

బి. యస్. రావు వగైరాలు —ప్రతివాద్దు.

ఈ నెంబరు దీకిబాకీకిగాను యీనెంబరు 2-వ ప్రతివాది తాబిదారి నర్వేశ్వరరావు తాలూకు షెడ్యూలుదాఖలా ఆస్తిని పై కోర్టువారియెదుట 22-3-66 తేదీ వగలు 11 గంటలు లగాయితు వేలంకాబడును. కావలసినవారు పాడుకొనవచ్చును.

షెడ్యూలు:- తూర్పు గోదావరిజిల్లా వత్తి పాడు నబ్ రిజిస్ట్రాయిలో చేరిన ముక్కర్లు గ్రామంతాలూకు యీ నెంబరు 2-వ ప్రతివాది తాలూకు యానాంవల్లంపాతబట్టా నె 16 కు కొత్తబట్టా నె 622 రు నర్వి నె 391 రు పాతవర్మితం యి 5-90ట్లు కొత్త వర్మితం యి 5-92 ట్లు భూమి వివరాలు:[కూ] వామిరెడ్డి రామారావుతీర యికొంత, సంతపాటి కాలువ కొంతమేర [ద]వూరకాలువ[వ]వడ్డెరుమాన్యంకొంత మేర, గవర్నమెంటుమాన్యం కొంతమేర [ఇ] కొండవల్లి వెంకయ్యమ్మ లక్ష్మరాజు నూరమ్మ యానాం కొంతమేర వడ్డి వరహాలయ్య భూమి కొంతమేర, సమస్త వాస్తులు మర్యాదమునుని రూపిర్ని అందులో నావాదిర విలువ్యమూలు వగయిలాలు సెపో.

—N. V. సూర్యనారాయణమూర్తి
వాదికంపు అడ్వకేటు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A. P.)